

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 6 ఫిబ్రవరి 2026

6 పేజీలు




## స్వర్ణ నారావారి పల్లె తరహాలో
# స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి జిల్లా అధికారుల కృషి చేయాలి

▪ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి, ఫిబ్రవరి 5 మనం న్యూస్: స్వర్ణ నారావారి పల్లె అభివృద్ధి తరహాలో స్వర్ణ చంద్రగిరి సమగ్ర అభివృద్ధి జిల్లా అధికారులు ప్రణాళిక బద్ధంగా త్వరితగతిన పనులు చేపట్టి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి పై తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని శ్రీమతి సుశీల దేవి మరియు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లో భాగంగా వ్యవసాయం రంగాన్ని అభివృద్ధి దిశగా.. నూతన రకాలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. యూరియా వాడకం తగ్గించేలా ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపేలా చూడాలన్నారు. చిరు ధాన్యాలు మొగ్గు చూపుతూ.. పిఎండిఎస్, కిట్స్ అందజేయాలన్నారు. ఆదాయ వనరులు పెంచేలా పాల దిగుబడికి చర్యలు చేపట్టాలన్నారు. రైతు బజార్లో ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపారు. ఉద్యానవనం పై రైతులు ఆసక్తి చూపేలా మామిడి తోటలకు సంబంధించి మ్యాంగో ఫ్రూట్స్ కవర్స్ అందరికీ అందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చంద్రగిరిలో ఎన్ని చెరువులు ఉన్నాయో గుర్తించి మత్స్య శాఖ ద్వారా ఆధారపడి జీవించే రైతులకు తోడ్పటు నివ్వాలన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్ లో భాగంగా విద్యా శక్తి పథకాన్ని అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. మనబడి మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా పనులు పూర్తి కావాలన్నారు. 100% పదవ తరగతి ఫలితాలు వచ్చేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ పటిష్టంగా అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో ఐయంపి పానెల్ లు ఏర్పాటు, మౌలిక వసతులు అందించేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించే దిశగా నిత్యం హెల్త్ చెకప్, యోగ క్లాసులు నిర్వహించేలా చూడాలన్నారు. స్వర్ణ చంద్రగిరి లో ప్రతి ఒక్కరికి రూఫ్ టాప్ సోలార్ లు ఉండాలని తెలిపారు. అర్హులైన వారికి ఇండ్లు మంజూరూ చేసేలా చూడాలని తెలిపారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి నీటి కొళాయి కనెక్షన్ ఉండేలా చూడాలని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు సంబంధించిన అన్ని ప్రపోజల్స్ పంపాలని తెలిపారు.ఎబిహెచ్ఎ100% జనరేట్ నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో కొన్ని భవనాలు ప్రారంభ దశలో మిగిలినవి కూడా పూర్తి కావాలని తెలిపారు. పోషణ్ 2.0 పథకం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరికి శిక్షణ ఇచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని తెలిపారు. ఎంపీడీవోలు అందరూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తిచేసేలా చూడాలని, ఆధార్, బర్త్ సర్టిఫికెట్ అందరికీ ఉండేలా చూడాలన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ఎన్ ఆర్ జి ఎస్ కింద స్వర్ణ చంద్రగిరికి సంబంధించిన అన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని తెలియజేశారు. జిల్లా అధికారులందరూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ విధానంలో స్వర్ణ నారావారి పల్లి అభివృద్ధి లాగా 99% స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 7న శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్ప

ఫిబ్రవరి 8న ధ్వజారోహణం తిరుపతి(టిటిడి),ఫిబ్రవరి 5,మనం న్యూస్:తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 7న సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8 నుండి మార్చి 17వ తేదీ వరకు ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణం సందర్భంగా సాయంత్రం 4.30 నుండి 6.30 గంటల వరకు మూషిక వాహనంపై శ్రీ వినాయక స్వామివారు పురవీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆ తరువాత సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణం నిర్వహిస్తారు.ఫిబ్రవరి 8న ధ్వజారోహణం ఫిబ్రవరి 8న ఉదయం 6.05 గంటలకు మకర లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు పల్లకీ ఉత్సవం, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహన సేవ జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతి రోజు ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పురవీధుల్లో వాహన సేవలు నిర్వహిస్తారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిన బీజేపీ





▪ ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

కలికిరి పిబ్రవరి 5 మనం న్యూస్ :మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వీబీ జి రాం జి పథకం గా పేరు మార్చి కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం చేయడంతో బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నీరుకార్చే ప్రయత్నం చేసిందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి బిజెపి ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని ఆక్షేపించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా పీలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కలికిరి నాలుగు రోడ్ల కూడలి లో నిర్వహించిన బహిరంగ సభలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో అహింసా మార్గంలో ఎన్నో ఉద్యమాలు చేసి దేశానికి స్వాతంత్రం తేవడంలో కీలక భూమిక పోషించిన మహాత్మా గాంధీ పేరును జాతీయ ఉపాధి హామీ పథకానికి తొలగించడం అన్యాయమని తెలిపారు. దేశం లో గ్రామీణ ప్రాంత రైతులు వ్యవసాయ కూలీలు గ్రామాల్లో ఉపాధి దొరక్క పట్టణాలకు నగరాలకు వలస వెళుతున్న సందర్భం లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ఉపాధి హామీ విధివిధానాలు రూపకల్పన జరిగింది ఏపీలోనే అని ఆమె తెలిపారు.

2014 నుంచి ఉపాది హామీ పథకానికి శని గ్రహం పట్టుకుందని ప్రతి ఏడాది జాబ్ కార్డులు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు కోటి 10 లక్షల కార్డులు ఉండేవని గడిచిన 5 ఏళ్లలో 50 లక్షల కార్డులు ఏపీలో తొలగించడం అన్యాయమని తెలిపారు. గత ఏడాది లోని 18 లక్షల కార్డులు తొలగించారని పేర్కొన్నారు.

నరేగా కింద గతంలో కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులు ఇచ్చేదని తెలిపారు. వ్యవసాయ కూలీలు పని అడిగిన వెంటనే పని కల్పించే విధంగా రూపొందిన పథకం ఉపాధి హామీ పథకమని అన్నారు. వీబీ జి రాం జీ చట్టం లో పని అడిగే హక్కు ఇక కేంద్రం అధీనంలో ఉంటుందని తెలిపారు గ్రామసభలు నిర్ణయించే అధికారం కేంద్రం తీసేసిందని పేర్కొన్నారు. వీబీ జీ రాం జీ చట్టం రాష్ట్రాలపై పెను భారమని అన్నారు. 60:40 శాతం నిధుల సమీకరణ కింద రాష్ట్రాలపై భారం మోపడం అన్యాయమన్నారు. రాష్ట్రంపై ఏడాదికి 5 వేల కోట్ల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా నుండి దిగుమతి చేసుకుంటున్న వ్యవసాయోత్పత్తుల పై దిగుమతి సుంకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి గా తొలగించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు సాగిలపడ్డారని విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులు దేశంలో చవకగా మారాయన్నారు. దేశంలో పండించిన పంట ఉత్పత్తుల కు గిరాకి తగ్గిందన్నారు. రాష్ట్రంపై ఏడాదికి 5 వేల కోట్ల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా నుండి దిగుమతి చేసుకుంటున్న వ్యవసాయోత్పత్తుల పై దిగుమతి సుంకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి గా తొలగించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు సాగిలపడ్డారని విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులు దేశంలో చవకగా మారాయన్నారు. దేశంలో పండించిన పంట ఉత్పత్తుల కు గిరాకి తగ్గిందన్నారు.



## నగర ప్రజలపై భారం పడకుండా
# వనరుల సాధన కోసం కృషి చేయాలి

▪ నగర ప్రజల ఆకాంక్షలను బడ్జెట్ ప్రతిబింబించాలి.

తిరుపతి ఫిబ్రవరి 5 మనం న్యూస్: నగరపాలక సంస్థ అధికారులకు మేయర్ డాక్టర్ శిరీష దిశానిర్దేశం ఈనెల 10 న తిరుపతి నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం సందర్భంగా బడ్జెట్ ముసాయిదా పై నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య .. ఉన్నతాధికారులు, విభాగాల అధిపతులతో తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష సమీక్షా సమావేశం నిర్వహించారు. నగర కమిషనర్ , అదనపు కమిషనర్ , అధికారులు పాల్గొన్న సమావేసాన్ని ఉద్దేశించి మేయర్ మాట్లా డుతూ.... 2026 ... 2027 సంవత్సరానికి గాను బడ్జెట్ రూపకల్పన చేసే సందర్భం గా మనం ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి.. కౌన్సిల్ సమావేశందే తుది నిర్ణయం అయినా అధికారులు చేసే బడ్జట్ రూపకల్పన కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోవడానికి సులభతరం అవుతుంది . అందుకే ప్రి బడ్జట్ సమావేశానికి ప్రాదాన్యత ఉంటుంది. గత బడ్జట్ అంచనాలు, అమలు తీరుపై సమగ్ర నివేదిక ఇవ్వాలి. 2025 . 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆమోదించిన బడ్జెట్ అంచనాలు తగ్గట్లు ఆదాయం వచ్చిందా లేదా.. ముఖ్యంగా పన్నులు ప్రధాన ఆదాయం. అదే సమయంలో ప్రజలపై భారం లేకుండా ఆదాయం వచ్చే అవకాశాలలో వ్యాపార , వ్యక్తిగా ప్రకటనలు ద్వారా వస్తుంది. తిరుపతి నగరంలో రోజు వందల సంఖ్యలో ప్రకటన హోర్డింగులు దర్శనమిస్తున్నాయి. వాటి పన్నుల ఆదాయం మొత్తం వసులు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ రకాల పన్నులు వసూలు కాకపోతే అందుకు తగిన కారణాలపై సరైన విశ్లేషణ జరిగితే 26.. 27 బడ్జెట్ అంచనాలను కరెక్ట్ గా వేయగలం. గడిచిన ఆర్థిక సంవత్సరంలో కౌన్సిల్ ఆమోదించిన ప్రాధాన్యత క్రమంలో నిధుల ఖర్చు చేశామా లేదా అన్నది సవివవరంగా కౌన్సిల్ ముందు ఉంచాలి. ఆదాయ వనరులు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. మన నగరాన్ని అభివృద్ధి చేయాలంటే ఆర్థిక వనరులు సమృద్ధిగా ఉంటే సాధ్యం అవుతుంది. ఆదాయవనరులు సముకూర్చేటప్పుడు అవకాశం ఉన్న మేరకు ప్రజలపై భారం పడకుండా వనరుల సాధన కోసం ప్రత్యేక ప్రాదాన్యత ఇవ్వాలి. ఇతర నగరాలకు లేని అవకాశం మన తిరుపతి నగరానికి ఉన్నది. శ్రీవారి పాదాల చెంత మన నగరం ఉన్నది. శ్రీవారి భక్తుల రాకపోకలు , టిటిడి సంస్థలు ఉన్న నగరం కాబట్టి టిటిడి సేవలను, అవకాశాలను గరిష్ట స్థాయిలో ఉపయోగించే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. కొన్ని పనులు టీటీడీకి అప్పగించడం. మరికొన్ని పనులకు టిటిడిని భాగస్వామ్యం చేసే విధంగా మన ఆలోచనలు ఉండాలి. అప్పుడు నగరం అభివృద్ధి చెందడంతో పాటు నగర పాలక సంస్థపై భారం తగ్గుతుంది. తిరుపతి నగరానికి ఉన్న ప్రాధాన్యత, ప్రాశస్త్యం వల్ల దేశంలో మన నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉన్నది.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల విస్తరణ, అభివృద్ధి పనుల కోసం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని తిరుపతికి వర్తించే విధంగా మనం కృషిచేయాలి. గరిష్ఠ స్థాయిలో నిధులు సమకూర్చుకోవాలి. మౌలిక వసతుల కోసం ప్రత్యేక దృష్టి ఉండాలి. 26.. 27 బడ్జెట్ ప్రతిపాదనలో తిరుపతి నగర ప్రజల సౌకర్యాలకు , నగర విస్తరణ కోసం, మౌలిక వసతుల కల్పన కోసం నిధుల కేటాయింపు ఉండాలి. రాబోయే రోజుల్లో తిరుపతి గ్రేటర్ కాబోతుంది.. అందుకు అనుగుణంగా మన ఆలోచనలు ఉండాలి.. మనం మౌలిక వసతుల కల్పన చేస్తే నగరం అభివృద్ధి చెంది ప్రజలకు సౌకర్యాలు పెరగడంతో పాటు నగర పాలక సంస్థకు అదనపు ఆదాయం కూడా వస్తుంది. స్థూలంగా మన బడ్జెట్ ప్రతిపాదనలో .. ప్రజల మీద అదనపు భారం పడకుండా ఆర్థిక వనరులు పెంచుకోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయోజిత పథకాల నుంచి ఎక్కువ నిధులు రాబట్టుకోవడం , టిటిడి సమన్వయం, సహకారంతో నిధులు మంజూరుకు ప్రత్యేక దృష్టి తో ఆలోచనలు ఉండాలి.. అంతిమంగా మన బడ్జెట్ ను చూసి తిరుపతి నగర ప్రజలు మేము నగరపాలక సంస్థకు చెల్లిస్తున్న ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుంది.. మా నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, అధికారులు చాలా బాధ్యతతో ఉన్నారు అని నమ్మేవిదంగా మన బడ్జెట్ ఉండాలని అధికారులకు మేయర్ డా శిరీష సూచించారు. ఇంకా ఈ సమావేశంలో మేయర్ తో పాటు కమీషనర్ మౌర్య,ఉప మేయర్ ఆర్.సి.మునికృష్ణ , అదనపు కమిషనర్ శారదా దేవి,ఉప కమిషనర్ అమరయ్య, యస్.ఈ. శ్యాంసుందర్, యం.ఈలు తులసి కుమార్, గోమతి, ఆరోగ్యాధికారి యువ అన్వేష్, డిసిపీ ఖాన్ , రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, మేనేజర్ హసిమ్, ఏసీపీలు, డిఈలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అవిలాల చెరువును తిరుపతికి
# తలమానికంగా తీర్చిదిద్దుతాం: తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.



తిరుపతి ఫిబ్రవరి 5 మనం న్యూస్; తిరుపతి నగరం చెంతన ఉన్న అవిలాల చెరువును అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడమే మన లక్ష్యమని తిరుపతి నగరాభివృద్ధి సంస్థ చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఉదయం తుడా వైస్ చైర్మన్ శ్రీ ఆర్. గోవిందరావుతో కలిసి ఆయన అవిలాల చెరువు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాల మేరకు తిరుపతిని ఒక స్మార్ట్ సిటీగా మాత్రమే కాకుండా, ఆహ్లాదకరమైన నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.అవిలాల చెరువును తిరుపతి ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని,తుడా చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటని తెలిపారు.పేరూరు చెరువు నుండి సప్లై చానల్స్ ద్వారా మంచినీటిని అవిలాల చెరువుకు అనుసంధానిస్తామని అన్నారు.తిరుపతి లో భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు.చెరువు చుట్టూ రివిట్ మెంట్ బండ్ (గట్టు) బలోపేతం, సుందరీకరణ మరియు వాకింగ్ ట్రాక్ వంటి చేపట్టవలసిన పనులను చైర్మన్ మరియు వైస్ చైర్మన్ గారు పరిశీలించారు. రాబోయే వర్షాకాలం లోపు కీలక పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పర్యాటకులను ఆకర్షించే విధంగా చెరువు పరిసరాల్లో భారీగా మొక్కలు నాటాలని, 'గ్రీన్ బెల్ట్' అభివృద్ధి చేయాలని సూచించారు. పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ ఏర్పాటుపై చర్చించారు.చెరువులోకి మురుగునీరు చేరకుండా నిర్మించాల్సిన డైవర్షన్ ఛానల్స్ నిర్మాణాలపై చర్చించారు.రాత్రి సమయంలో సందర్శకులకు ఇబ్బంది కలగకుండా సోలార్ విద్యుత్ దీపాలు మరియు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అవిలాల చెరువుకు అభివృద్ధి చెందితే దాదాపు 1000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ..ఈ ప్రాజెక్టును నిరంతరం పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు.నీరు కలుషితం కాకుండా అత్యాధునిక సాంకేతికతను వినియోగించేలా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇక్కడ బోటింగ్ సౌకర్యం కల్పించే దిశగా కూడా మేము ఆలోచిస్తున్నామన్నారు.పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని,నిధుల కొరత లేకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ ,తిరుపతి రూరల్ తహసీల్దార్ జనార్ధన్ రాజు, తుడా సెక్రటరీ డా" యన్ వి శ్రీకాంత్ బాబు,ల్యాండ్ ఆఫీసర్ సుజన,రిటైర్ ఆర్డీఓ బాబయ్య,ఎస్ ఈ రవీంద్రయ్య,హార్టికల్చర్ అధికారి మాలతి, సర్వేయర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## నేడు శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి
# చైర్మన్ రఘుపతి నూతన ప్రమాణ స్వీకారం

- కూటమి ప్రభుత్వం నాయకులు భక్తులు ప్రజలు భారీగా తరలి రావాలి
- అరగొండ - అర్ధగిరి వరకు జాతీయ రహదారి ర్యాలీ
- తెలుగుదేశం. జనసేన పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ర్యాలీ.

బంగారుపాళ్యం తవణంపల్లి. ఫిబ్రవరి 5 మనం న్యూస్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సలహాలతో. ఐటీ శాఖ మంత్రి నరా లోకేష్ ఆశీస్సులతో. మన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ అండతో తవణంపల్లి మండలం అరగొండ గ్రామపంచాయతీ శ్రీశ్రీశ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయంలో కూటమి ప్రభుత్వం యువ నాయకుడు అర్ధగిరి ఆంజనేయస్వామి రఘుపతి. చేయనున్న సందర్భంగామం.డలంలోని. జిల్లా. కూటమిప్రభుత్వం నాయకులు. పార్టీలకు అతీతంగా మండల ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అర్ధగిరి చైర్మన్ రఘుపతి మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు పదవి ఇచ్చినందుకు ప్రధానమంత్రి మోడీకి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు. ఐటీ శాఖ మంత్రి నరా లోకేష్ కు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరికి. మండల నాయకులకు. కూటమి ప్రభుత్వం నాయకులకు. నాతోటి బంధుమిత్రులకు. ప్రజలకు భక్తులకు ఎల్లవేళలా



హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేడు ర్యాలీగా వెళ్లి శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయం చేరుకొని 12 గంటల నుండి 1:00 వరకు ఆలయ కమిటీ నెంబర్ తో చేరి రఘుపతి ప్రమాణ శిఖరాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నాడు అరాచక పాలన..నేడు అభివృద్ధి పాలన...
# జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న

ఎస్ ఆర్ పురం ఫిబ్రవరి 5మనం న్యూస్ : ఎస్ఆర్ పురం మండలం ప్రెస్ క్లబ్ లో జనసేన పార్టీ తరఫున ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ..రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలతో కూడిన పరిపాలన నడుస్తుంటే ఓర్వలేక.గతంలో తాము చేసిన ఘోరాలు బయటకు వస్తుంటే జగన్ భయపడి తప్పుడు రాజకీయాలకు సిద్ధపడ్డాడని తీవ్రంగా స్పందించారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికీ నిజమని, సిట్ నివేదిక స్పష్టంగా చెబుతున్నా బుకాయి స్తున్నారని ఎద్దేవా చేసారు.ఎన్.డి.డి.బి. ఇచ్చిన రిపోర్టులో జంతు కొవ్వు ఆనవాళ్ళు ఉన్నాయని చెప్పారు. ఆ విషయం బయటకు వచ్చాక ప్రభుత్వం విచారణ చేపట్టింది. విచారణలో కూడా కల్తీ నెయ్యి వాడారు అని తేలిందని చెప్పారు.ప్రభుత్వం కచ్చితంగా దోషులను చట్టం ముందు నిలబెడుతుంది. దాన్ని డైవర్ట్ చేసేందుకే అంబటి రాంబాబును జగన్ ఒక పావుగా వాడుకున్నారని తెలియజేసారు. సి.బి.ఐ. మాకు క్లీన్ చిట్ ఇచ్చేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్షమాపనలు చెప్పాలి అంటూ జగన్ గోల చేస్తున్నారని అన్నారు. ఎక్కడ క్లీన్ చిట్ ఇచ్చిందో చూపించండి. ఆ నివేదిక చూస్తే జనం మీ చెంపలు వాయగొడతారు తెలిపారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేసేలా ఒక ఫ్లెక్స్ వేయగానే గగ్గోలుపెడుతున్నారు అంటే వీళ్ళకు భయం ఏ స్థాయిలో పుట్టిందో జనానికి అర్థమయిందని తెలియజేసారు. ఫ్లెక్సీ వేస్తే గోల చేస్తున్న జగన్ వైసీపీ సిద్ధం సభల్లో చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు పోలిన బొమ్మలు పెట్టి వాటిని వైసీపీ గంజాయి బ్యాచ్ తో కొట్టించి, కాళ్లతో తన్నించినపుడు ఏమైందో నీ సంస్కారం, మీ విలువలు. అప్పుడు రాక్షసానందం పొందింది జగన్ కాదా అని అడుగుతున్నాము. ఆ ఫ్లెక్స్ లో వాస్తవాలు ప్రజలకి చెప్పేలా ఉండటంతో జగన్ అర్జెంట్ గా సంస్కారం గుర్తుకు వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. అంబటి రాంబాబు తిట్టినవి తిట్లే కాదు... అవి బూతులే కాదు అంటూ జగన్ సర్టిఫికేట్ ఇస్తున్నాడు అంటే అతను మానసికంగా ఎంత దిగజారిపోయాడో తెలుస్తోంది. లండన్ మందులు కూడా




పని చేయడం లేదు. డోస్ పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.జగన్ కి బూతులు అంటే మహా ఇష్టం... అవే పవిత్ర వాక్యాలు మాదిరి వినిపిస్తాయి. అంబటి రాంబాబు, కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ, పేర్ని నాని వాడే బూతులు ఆయనకు వినసొంపుగా ఉంటాయని తెలియజేశారు. జగన్ దిగజారుడుతనం ఏ స్థాయిలో ఉంటుందంటే – ఆయన తన సొంత చెల్లెలు పసుపు చీర ధరిస్తే కూడా ఓర్చుకోలేక అవాకు లుచెవాకులు మాట్లాడించి అతని రోత మీడియాలో చెండాలపు రాతలు రాయించాడు. అలాంటి నీచ మనస్తత్వం ఉన్న వ్యక్తికి సభ్య సమాజంలో తిరిగే అర్హత ఉందా? అని అడిగారు. పైగా రాంబాబుని కాపు టైగర్ అని పొగిడి కాపు సామాజిక వర్గాన్ని అవమానించారు. కాపు కుల ప్రతిష్టను నిలబెట్టే పని ఒకటైనా రాంబాబు చేశాడా? పైగా రాంబాబు అనే వ్యక్తి కాపులను తీవ్రంగా అవమానించిన వాడు. కాపులు తాగుబోతులు, తిరుగుబోతులు అంటూ తిట్టినవాడు ఈ రోజు కాపు టైగర్ ఎలా అయ్యాడు.అని ప్రశ్నించారు. సి.కె.నాయుడు గారు... మన దేశ క్రికెట్ జట్టు మొదటి టెస్ట్ కెప్టెన్. కూర్మా వెంకట రెడ్డి నాయుడు... మద్రాసు ప్రెసిడెన్సీ ముఖ్యమంత్రిగా చేశారు. కోడి రామ్మూర్తి గారు.గొప్ప మల్లయోధుడు. తోట నరసయ్య నాయుడు గారు..బ్రిటిష్ వాళ్ళను ఎదిరించి మచిలీపట్నం కోనేరు సెంటర్లో స్వరాజ్ జెండా ఎగరవేసిన స్వతంత్ర సమరయోధుడు. గన్నబత్తుల పెదతాత .. దానశీలి. ఇలాంటి మహానుభావులు కాపు సామాజిక వర్గంలో ఉన్నారు. వీళ్ళ గురించి మాట్లాడాలిగానీ – సత్తెనపల్లిలో ఒక మైనర్ బాలుడు చనిపోతే వచ్చిన పరిహారం సగం లంచంగా తినేసిన అంబటి రాంబాబును గురించి పొగిడి అతనో సంస్కారవంతుడు, టైగరు, పొగడాలి, సన్మానాలు చేయాలి అంటే ఎలా? అని ఆగ్రహం వ్యక్తం చేసారు. కచ్చితంగా మీకు, మీరు అనుకొంటున్న టైగర్ కి చెప్పులతో సన్మానం చేస్తారు.జగన్ అనే వ్యక్తి వీకెండ్ పొలిటీషియన్. ఈ రోజు గురువారం. ఈ రోజు సాయంత్రమో... రేపు ఉదయాన్నో ఇండిగో ఫ్లైట్ ఎక్కేసి బెంగళూరు వెళ్ళిపోతాడు. అతనికి రాష్ట్ర ప్రజల గురించి, వారి అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించే బాధ్యత లేదని తెలిపారు. నిజంగా జగన్ కి బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలి. అక్కడ తిరుపతి లడ్డూ గురించి చర్చించాలి. బాధ్యత కలిగినవాడు అయితే అతనే తిరుపతి లడ్డూ గురించి చర్చిద్దాం అని కోరాలి. గెలిచాక ప్రమాణ స్వీకారానికి వచ్చారు తప్ప ఒక్కసారైనా అసెంబ్లీ ముఖం చూసారా? అసెంబ్లీ రాకుండా ఉన్న జగన్ క్రికెట్ టీంకి ఎమ్మెల్యే జీతాలు ఎందుకు, ప్రోటోకాల్స్ ఎందుకు? అని ప్రశించారు. కూటమి ప్రభుత్వం కచ్చితంగా చట్టబద్ధమైన పాలన చేస్తోంది. ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా కుట్రపూరిత రాజకీయాలు చేసేవారిని కట్టడి చేస్తాము. మన రాష్ట్రాని అభివృద్ధి చేసుకోవాలి, ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలి, మన యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంచాలి, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు కల్పించాలి అనే దిశగానే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని తెలిపారు.జగన్ అరాచకంతో ముందుకు వెళ్ళాలి అనుకొంటే కచ్చితంగా అడ్డుకొంటాము. ఆయనకు మాదిరి ఆటవిక పాలన చేయడం మా కూటమి ప్రభుత్వానికి తెలియదు. మాది అభివృద్ధి పాలనఅని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు చార్లెస్,చందు, పుల్లూరు సర్పంచ్ పవన్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే పులివర్తి నాని.
- గ్రామాల అభివృద్ధి తోనే..... రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- మీ ఊరికి.... మీ పులివర్తి నాని కార్యక్రమానికి విశేష స్పందన.



రామచంద్రాపురం: రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. గురువారం మండలంలోని సొరకాయల పాల్యం, వెంకట్రామాపురం, కేకేవీ పురం గ్రామపంచాయతీలలో రెండవ రోజు మీ ఊరికి.....మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ.... ప్రజా సమస్యల పరిష్కరించి.... గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నా నన్నారు. ఏడాదిన్నర కాలంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేస్తూ..... చంద్రగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నానని పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో మండలంలోని రాయల చెరువు –అనుపల్లి, తిరుపతి కుప్పం బాదురు, పరమాల, గుండోడు కణం రహదారులను నిర్మించారన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని నిరంతరం ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ చిన్న బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాల ద్వారా నెరవేర్చిందన్నారు. రైతుల, మహిళలు, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఏడాదిన్నర పాలనలో అభివృద్ధిలో చంద్రగిరి నియోజకవర్గం ఐదేళ్లు ముందుకెళ్లిందని పేర్కొన్నారు. అనంతరం మీ ఊరికి.... మీ పులివర్తి నాని సమావేశంలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు, స్మశానవాటికల అభివృద్ధి, ఇంటి పట్టాలు, పింఛన్ల మంజూరు కోసం ప్రజలు ఎమ్మెల్యే కి వినతి పత్రాలు అందజేశారు. పల్లెబాట కార్యక్రమానికి గ్రామాలలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది. సమస్యల పరిష్కారానికి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ యు మధుసూదన్ రావు, ఎంపీడీవో పులి రాంసింగ్, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉపేంద్ర రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ చౌదరి, ఈతమాకుల ఉమాపతి నాయుడు, పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్, కాయం చంద్రశేఖర్ యాదవ్, నీలకంఠ చౌదరి, కే నరసింహా రెడ్డి, ఆర్ గిరి నాయుడు, చంగయ్య యాదవ్, రాఘవేంద్ర నాయుడు, ముని కృష్ణయ్య, స్థానిక కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలు తొలగించకుండా ట్రాఫిక్ నిబంధనలు ఎవరికోసం...

- ప్రజలను ఇబ్బందులకు గురించేసే ట్రాఫిక్ నిబంధనలు రద్దు చెయ్యాలి
- ఆర్టీసీ బస్సులను యధాతతంగా నడపాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

మదనపల్లె, ఫిబ్రవరి 5,మనం న్యూస్: మదనపల్లె పట్టణంలో రోడ్డు ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేయాలని సిపిఎంతో సహా అన్ని సంఘాలు అడుగుతున్నా పట్టించుకోకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో సిపిఎం నాయకులు నాగరాజు, నరసింహ లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే విపరీతమైన వాహన రద్దీ, ప్రజల రాకపోకలతో తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రజలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించ డానికి రోడ్లు వెడల్పు చేసి, ట్రాఫిక్ సిగ్నల్లు రోడ్డు డివైడర్లు



ఏర్పాటు చెయ్యడం ద్వారా సమస్యలు పరిష్కరిస్తారనుకుంటే, ట్రాఫిక్ సమస్యలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి లకు కనిపించ కుండా చెయ్యడం కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయ్యటాన్ని తప్పు పట్టారు. పట్టణంలోని రోడ్లు పూర్తిగా ఆక్రమణకు గురైన ఫలితంగా ట్రాఫిక్ ఆటంకాలు తీవ్రంగా ఉన్నాయని చిన్న పిల్లలను అడిగినా చెబుతారు అలాంటిది అధికారులకు ఎందుకు కనబలేదని ప్రశ్నించారు. అధికారులు చేపట్టిన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు వలన విద్యార్థులు, రైతులు, కూలీలు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు, ఆసుపత్రులకు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న రోడ్లు అన్నీ ఆక్రమణలు పాల్పడ్డారని, రోడ్డు ఆక్రమించుకోవడమే కాకుండా, వాళ్ళ బిల్డింగ్ ల ముందు చిన్న తోపుడు బండ్లు, బంకులు పెట్టింది, వారి వద్ద వేల రూపాయలు బాడుగలు (అద్దెలు) వసూలు చేసుకొని దోపిడీకి పాల్పడు తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి వెనువెంటనే ఈ రోడ్ల ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఉన్న వారపుసంతను టమాట మార్కెట్ యార్డుకు, మార్కెట్ యార్డును పట్టణ బయటకు తరలించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ అభివృద్ధి చెయ్యాలని, ఫుట్ పాత్ ఏర్పాటు చేయాలని, పట్టణంలోని ప్రజలు, వాహనదారులు అందరికీ ట్రాఫిక్ అవగాహన కల్పించాలని కోరారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సిపిఎం ఉద్యమం చేస్తుందని తెలిపారు.

## కాణిపాకంలో సంకటహర
# చతుర్థి గణపతి స్తోత్రం పారాయణం!



పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 5 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో గురువారం సంకటహర చతుర్థి గణపతి స్తోత్రం పారాయణం జరిగింది సంకటహర చతుర్ధ ప్రతినెల పౌర్ణమి తరువాత వచ్చే ఈ సంకటహర వ్రతం చేయడం వలన ప్రజలు కుటుంబాలు ఆనందంగా ఉంటారని అర్చకులు తెలియజేశారు ఈ స్తోత్రపురాణం చేస్తే సుఖసంతోషాలు పొందుతారని అర్చకులు తెలియజేశారు విన్నపములకు అధిపతి అయిన గణపతికి ప్రీతికరమైన తిధి ఆ పర్వదినమున విద్యా ఉద్యోగం వ్యాపారం వ్యవసాయం వివాహం ఆరోగ్యం తదితర విషయములలో కలుగునటు వంటి ఒడిదుడుకులను అధిగమించుటకు సంకటహర చతుర్థి వ్రతమును చేయవచ్చునని పురాణాలలో మహర్షులు తెలియజేశారని ఆలయ అర్చకులు భక్తులకు విన్నవించారు అటువంటి వ్రతమునకు వినాయకుడు స్వయంగా వెలసిన కాణిపాక క్షేత్రంలో చేయుట వలన రెట్టింపు ఫలితం దక్కుతుందని విశ్వాసం, విద్యార్థులకు విద్యా, దనార్థులకు ధనము ,పు త్రార్తులు పుత్రులు, మోర్చారులకు మోక్షము, లభించాలని తెలియజేశారు ఈ సంకటహర వ్రతములో పాల్గొనుదలచిన వారు ఆన్లైన్లో ద్వారా 500 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు ఆన్లైన్ sri kanipa-ka devasthanam. org సంప్రదించవలసిన నెంబరు 08573.281540. నందు పేరు గోత్రము అడ్రస్సు తెలియజేయవలసి ఉంటుందని తెలిపారు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు మొదటి షిఫ్ట్ 11 గంటల నుంచి 12 వరకు రెండో షిఫ్ట్ ,5 గంటల నుంచి 6గంటల వరకు మూడో షిఫ్టు సంకటహర చతుర్థి వ్రతము జరుగుతున్నట్లు తెలియజేశారు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేంద్రబాబు,,మణి నాయుడు, ఆలయ ఈవో పెంచల కిషోర్ ఏఈఓ రవీంద్రబాబు సూపర్డెంట్ వాసు శ్రీధర్ బాబు కోదండపాణి ఆల అర్చకులు అధికారులు అధిక సంఖ్యలో, భక్తులు పాల్గొన్నారు

## వెలుగు సంస్థను సందర్శించిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ రాజేష్ రసాల

మదనపల్లె, ఫిబ్రవరి 5,మనం న్యూస్:మదనపల్లె మండలం, కోళ్ళబైలు



పంచాయతీ, అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ కు గురువారం శాంతారాం హాస్పిటల్ డాక్టర్ పవన్ స్నేహితుడు, రిషీవ్యాలీ లో ఉంటున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ రాజేష్ రసాల వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు చిన్నారులను , వృద్ధులను ప్రేమతో పలకరించారు. ఇంతకు ముందు వెలుగు సంస్థకు వంట పాత్రలను అందజేయడం జరిగింది. అదే విదంగా నేడు వెలుగు దివ్యాంగులకు కొరకు ట్రంపోలైన్ , క్రిస్మస్ ట్రీ ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెలుగు చిన్నారులకు , వృద్దులకు తన వంతు సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు . వెలుగు సంస్థకు తమ వంతు చేయూతనందిస్తున్న రాజేష్ ను వెలుగు సెక్రటరీ ఎం ఉదయ్ మోహన్ రెడ్డి కొనియాడారు . చిన్నారులు ఎంతో చక్కగా రాజేష్ అందించిన ట్రంపోలైన్ లో ఎక్కి ఆడుకున్నారు. చిన్నారుల ఆనందాన్ని వెలుగు సిబ్బంది తిలకించారు . ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి , కన్వీనర్ భాగ్యలక్ష్మి , ప్రిన్సిపాల్ లీనా కుమారి వార్డెన్ స్వీటీ , సోషల్ వర్కర్ గీత , వెలుగు సిబ్బంది, చిన్నారులు , వృద్దులు పాల్గొన్నారు .

## 8 న 2వ ప్రపంచ కమ్మ మహానాడు


- (కే జి ఎఫ్) కమ్మ గ్లోబల్ ఫెడరేషన్

తిరుపతి ప్రెస్ క్లబ్ ఫిబ్రవరి 5 మనం న్యూస్ : ఫిబ్రవరి 8వ తేదీన రెండవ ప్రపంచ



కమమహానాడు సభ (కే జి ఎఫ్) కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సంస్థ వారిచే తమిళనాడులో చేతుల మండలం నందు లక్షలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఆ సంఘం నాయకులుతెలిపారు . గురువారం స్థానిక ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో ఖమ్మం నాయకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వున్నటువంటి కమ్మవారికి మరియు సహకరించే ఇతరులకు ధన్యవాదములు తెలియజేసుకుంటూ, ఈ ప్రెస్ మీట్ కుగల కారణం జెట్టి కుసుమకుమార్ స్థాపించిన కె.జి.ఎఫ్. అనబడే కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అనే సంస్థ 2024లో హైదరాబాద్లో మొదటి ప్రపంచ కమ్మ మహానాడు నిర్వహించి సంచలనం సృష్టించింది నేడు కమ్మవారి ఐక్యతకోసం రెండవ ప్రపంచ కమ్మ మహానాడు సభను తమిళనాడులోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూర్ తాలూఖ సేతుమంగళం నందు లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ ఫిబ్రవరి 8వ తారీఖున 2026 ఆదివారం రోజున మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించడం జరుగుతుంది. కావున తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి ఐక్యత కోసం వచ్చే వేలాది మంది తమ వాహనాలతో తిరుపతి నుంచి చెన్నె వెళ్ళే రహదారిలో ఉన్న దామినేడు దగ్గరలోని గజలక్ష్మి గ్రీన్ సిటీ దగ్గరకు ఉదయం 9 గంటలకు చేరుకుని వాహనాలకు జండాలు, స్టికర్లు వేయించుకుని అందరూ ఒకచోట నుంచి సమూహంగా బయలుదేరుదాం గొప్పర్యాలీగా వెళదాం దీనికి అందరూ సహకరించాలని కోరుకుంటూనామన్నారు.ఈ కార్యక్రమం లొ మధ్యాహ్నం భోజనాధి సౌకర్యములు కూడా ఏర్పాటు చేయడమైనది తెలిపారు . ప్రతి కమ్మవారు ఈ కార్యక్రమములో పాల్గొనాలని పత్రికా ముఖంగా తెలియజేస్తూ ధన్యవాదములతో కమ్మవారి ఐక్యతకోసం శక్తివంచన లేకుండా పనిచేసే కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ జై కమ్మవారు ! జై హింద్ !! అనే నినాద్దాలు ఇచ్చారు .అలాగే ఇతర వివరములకు 83091 37308, 78425 42335, 79950 37553, 97007 56732, , 80089 42205, 89770 17485, ఈ నంబర్ నంబర్లనుసంప్రదించగలరని కోరారు . సూర్యదేవలత, కెజిఫ్ ఇన్చార్జ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్.ఎస్. చౌద్దరి, కిలారి కేశవులు, శ్రీరామనేని వసుమతి, అద్వకేట్ యాచంద్ర నాయుడు పత్తిపాటి, సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్ సోమేశ్వర్ బండ్ల,కంకరాల రమేష్ నాయుడు, మురళి చౌదరి. తదితరులు పాల్గొన్నారు .

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న మహా న్యూస్ మేనేజంగ్ డైరెక్టర్ వంశీకృష్ణ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 05,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని గురువారం వంశీకృష్ణ, MD, మహా న్యూస్ దర్శనానికి విచ్చేశారు. శ్రీకాళ హస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మరియు ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించారు.వారికి ఆలయ అధికారులు రాహు కేతు పూజ అంతరాలయ దర్శనము వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.

## గ్రీన్ ట్రిబ్యునల్ కు పక్కాగా నివేదిక సమర్పించండి: కలెక్టర్



తిరుపతి, ఫిబ్రవరి 5మనం న్యూస్ : నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ గురించి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, పబ్లిక్ హెల్త్, కాలుష్యం నియంత్రణ మండలి, స్వచ్ఛంద సంస్థ ల తో చర్చించి నివేదికను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, ప్రిన్సిపల్ బెంచ్ న్యూఢిల్లీ కి నివేదిక తయారు చేయడంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు ఇచ్చే నివేదికను బట్టి తుది నివేదికను తయారు చేసి పంపించాలని తెలిపారు.

## శ్రీ దుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



(చిత్తూరు,ఫిబ్రవరి 5మనం.న్యూస్) : చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ దంపతులు గిరింపేటలోని శ్రీ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గురువారం వివాహ వార్షికోత్సవం సందర్భంగా సతీమణి ప్రతిమ గురజాలతో కలిసి శ్రీ దుర్గమ్మను, అనంతరం శివాలయంలో శివగామి సుందరి అమ్మ సమేత చిదంబర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం, పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే దంపతులను అర్చకులు ఆశీర్వదించగా, స్థానిక నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## NCD వ్యాధుల నియంత్రణలో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

- DMHO డా. సుధారాణి,

చిత్తూరు, ఫిబ్రవరి 5: NCD వ్యాధుల నియంత్రణలో జిల్లాను ఆదర్శంగా నిలపాలి అనిDMHO డా. సుధారాణి, పేర్కొన్నారు గురువారం స్థానిక కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలోIndian Council of Medical Research (ICMR) యొక్క STAR NCD (Non-Communicable Diseases) రీసెర్చ్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా DMHO మాట్లాడుతూ భవిష్యత్తులో NCD వ్యాధులను మరింత కచ్చితంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుంది" అని తెలిపారు. రేపటినుండి ఈ కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారుజిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (DCHS) డా. పద్మాంజలి దేవి మాట్లాడుతూ,"సెకండరీ హాస్పిటళ్లలో NCD క్లినిక్స్ ఏర్పాటు దిశగా ICMR బృందంతో కలిసి పనిచేస్తున్నాం. మొదటి దశలో బంగారుపాలెం, పి. కొత్తకోట CHCలలో NCD క్లినిక్స్, HbA1c పరీక్షలు, స్పైరోమెట్రీ సేవలు ICMR ద్వారా ప్రారంభమవుతాయి" అని వివరించారు.

ప్రాజెక్టు అధ్యక్షులు డా. డోరోతీ లాల్ మాట్లాడుతూ,"ఈ ప్రాజెక్టు మొదటి దశలో SR పురం, GD నెల్లూరు, ఐరాల, బంగారుపాలెం మండలాల్లో అమలవుతుంది. మూడో దశ పూర్తయ్యే సరికి జిల్లావ్యాప్తంగా విస్తరిస్తాం. రక్తపోటు, మధుమేహం, ఆస్తమా వంటి NCD వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ICMR బృందం రూపొందించిన వివిధ రిజిస్టర్లు, అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, ప్రాజెక్టు అమలును అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు శాస్త్రవేత్తలు డా. M. R. లోకేష్, డా. K. అనిల్ కుమార్ తో పాటు SR పురం, GD నెల్లూరు, ఐరాల, బంగారుపాలెం మండలాల వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈసీసీ ఈ అసైన్మెంట్



గుడిపాల ఫిబ్రవరి 5 మనం న్యూస్ గుడిపాల మండలంలోని పూర్వ ప్రదామిక విద్యలో భాగంగా పి పి 1 పి పి 2 చిన్నారులకు ఐదు రకాల అభివృద్ధి కార్యక్రమాలు శారీరక భాష మేదో కళాత్మిక భావోద్య కార్యక్రమాలు నిర్వహించి వారి ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయడం ముఖ్య ఉద్దేశంగా కొత్తపల్లి పంచాయతీలోని కిల్లారిపల్లి కొత్తపల్లి హెచ్ డబ్ల్యు రామాపురం ఏం డబ్ల్యు అంగనవాడి కేంద్రంలోని శ్రీమతి గౌరీ ,నిర్మల జ్యోతి ,రాణి ,ఇందిరా, కోకిల సూపర్వైజర్ తోయజాక్షి సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమార గర్భవతులు బాలింతల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న 6 ఎర్రచందనం దుంగలు స్వాఃధీనం

- ఎర్రచందనం దుంగలు కల కారు సీజ్.. ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు




తిరుపతి క్రైమ్, ఫిబ్రవరి 5,మనం న్యూస్:శ్రీకాళహస్తి – పిచ్చాటూరు మార్గంలో కారులో ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన కారును టాస్క్ ఫోర్సు పోలీసులు సీజ్ చేశారు. వీరి నుంచి ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో, డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిఃదర్ కు చెందిన ఏఆర్ఎస్ఐ ఈశ్వర్ రెడ్డి టీమ్, ఎఫ్ఆర్ఓ పి.సుభాష్ లు కేవీబీపురం మండలం వద్దకు చేరుకున్నారు. అక్కడ స్థానిక ఎఫ్బీఓ ఎం. సురేష్ కుమార్ తో కలసి మారప్పరెడ్డి కండ్రిగ చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. గురువారం ఉదయం అటువైపు వేగంగా వచ్చిన ఒక కారు, టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి, కొద్ది దూరం ముందుగా ఆపేశారు. అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. కారులో చూడగా అందులో ఆరు ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని అరెస్టు చేసి విచారించగా, తిరుపతి జిల్లాకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వారిని కారుతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. వీరిని డీఎస్పీ వీ. శ్రీనివాస రెడ్డి, ఎసిఎఫ్ జె. శ్రీనివాస్ విచారించారు. సీఐ ఖాదర్ బాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కళాశాలల్లో దళిత విద్యార్థినులపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టాలి.

- నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్.




తిరుపతి, ఫిబ్రవరి 05 (మనం న్యూస్) తిరుపతి నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తిరుపతి బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రవీణ్ నర్సింగ్ కాలేజ్ (బాలాజీ పారామెడికల్ నర్సింగ్ కాలేజ్ లో ) దీశంజలి నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని నిరసిస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక తిరుపతిలోని నర్సింగ్ కళాశాల అయిన బాలాజీ పారామెడికల్ కళాశాలలో దీశంజలి అనే నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది, గతం లో కూడా ఈ కళాశాలలో యాజమాన్యంపై అనే లైంగిక ఆరోపణలు వచ్చాయని, గతంలోను కళాశాల విద్యార్థినిలు అనేక మార్లు ఉన్నత అధికారులకి లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసిన కళాశాల పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. నగరంలో చదువు నిమిత్తం వచ్చిన పేద దళిత విద్యార్థినులకు సరైన రక్షణ లేదని అంతేకాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కన్నా కళాశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేసినాయని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే దళిత విద్యార్థులపై లైంగిక వేధింపులు అధికంగా ఉండటం వల్ల వారు చదువు మధ్యలోనే ఆపేయటం లేదా బలవన్ మరణానికి పాల్పడటం లాంటివి జరుగుతున్నాయని వాపోయారు. దళిత విద్యార్థులలో పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్న కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వాళ్ళ గుర్తింపును రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నగరంలో చాలా కళాశాలలో అనుమతులు ఒకచోట క్లాసులు మరొకచోట నిర్వహిస్తున్నాయని దీనిపై విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు చేపట్టాలని అదేవిధంగా కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని తెలియజేశారు లేని పక్షంలో బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ యువజన కాంగ్రెస్ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి. కుమార్, త్రినాథ్, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల బకాయిలపై బడ్జెట్లో పరిష్కారం చూపాలి



కుప్పం ఫిబ్రవరి 5 మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. శివయ్య డిమాండ్ రేపటి నుంచి ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల,ఆర్థిక ప్రయోజనాలు సుమారు 35 వేల కోట్లకు చేరుకున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్లో నిర్దిష్టమైన కేటాయింపులు చేపట్టాలని లేనిపక్షంలో ప్రత్యాయంగా పరిష్కారం చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. శివయ్య డిమాండ్ చేశారు ఓవైపు చట్టబద్ధమైన ఆర్థిక ప్రయోజనాలు తో పాటు వేతన సవరణ, 4 విడతల డి ఏ చెల్లింపు,సరెండర్ లీవులు చెల్లింపులు జరపాలని వారు కోరారు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా తరఫున జిల్లాలో ఉన్నటువంటి శాసన సభ్యులకు వినిత పత్రాలు అందజేస్తాము. ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు, విశ్రాంతి న్యాయమూర్తితో పిఆర్సి కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి, డి ఎ తదితర అంశాలను 2026 –2027 సంవత్సరం బడ్జెట్లో పొందుపరచాలని కోరుతున్నాము కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు సీపీఎస్ జిపిఎస్ విధానాలను సమీక్షించి ఏడాదిలోపు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చి ఉన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వేలకోట్లు ప్రభుత్వం చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నందున ప్రత్యామయ పరిష్కారంగా మార్గంగా "బాకీ కి భూమి" అనే ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించుతున్నాము వేతన సవరణ కమిషన్ను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము

## మల్లనూరు రైతు సేవ కేంద్రంలో

- రైతులకు,సబ్సిడీ తోయూరియా,మరియు టార్పలిన్లు పంపిణీ కార్యక్రమంలో



కుప్పం ఫిబ్రవరి 5 వైజయంతి కుప్పం: ష్ట్రముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారి ఆశీస్సులతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గారి ఆదేశానుసారం, ఏపీఎస్ ఆర్ టి సివైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం , పి కె ఎం ఉడా చైర్మన్ సురేశ్ గారి సూచన తో కుప్ప మండలం మల్లనూరు రైతు సేవ కేంద్రంలో గురువారం రైతులకు,సబ్సిడీ తో యూరియా,మరియు సబ్సిడీతో టార్పలిన్లు(1250/-)కి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం మండల పార్టీ అధ్యక్షులు, ఎం రాజగోపాల్, మాజీ ఎంపీ పి సాంబశివం, కడా అడ్వైజర్ సభ్యులు రామచంద్ర, కో క్లస్టర్ విభూషణ్,ధాము యూనిట్ ఇన్ చార్జ్,పంచాయతీ పార్టీ అధ్యక్షులు రమేష్,నాగు, రాజ కుమార్ ,కలై, రాజ్ కుమార్, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, వెంకటప్ప, కో యూనిట్,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,ఏ ఓభరత్, తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్,ప్రతిమ దంపతుల పెళ్లి రోజు వేడుకలు



(చిత్తూరు,ఫిబ్రవరి5,మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారి వివాహ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గురువారం సాయంత్రం బివి రెడ్డి కాలనీలోని ఎమ్మెల్యే వారి గృహంలో ఎమ్మెల్యే దంపతులను పూల మాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేశారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతున్న మదనపల్లి డిఎస్పి మహేంద్ర వారి అధికార ఘనం.



చౌడేపల్లి ఫిబ్రవరి 5 మనం న్యూస్.: అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం బోయకొండ వీకే రెసిడెన్సి సమీపంలో రాబడిన సమాచారం మేరకు డ్రోన్ ద్వారా కోడిపందాలు పై మెరుపు దాడి చేయించి13 మంది పందెం కోళ్ళు రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు అన్నమయ్య జిల్లా మదనపల్లి డిఎస్పి మహేంద్ర ఆధ్వర్యంలో డ్రోన్ సాయంతో దిగువపల్లి పంచాయతీ వికె రెసిడెన్సి వెనుక భాగంలో పందెం కోళ్ల స్థావరంపై దాడి నిర్వహించారు .ఈ దాడిలో 13 మందితో పాటు 11 స్కూటర్లు 25000 నగదు ఆరు కోళ్లను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు అదేవిధంగా అక్కడే నాటు తుపాకీ కలిగిన నాగరాజును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు వివరించారు.

## శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మలయంలో రెండవ రోజు కుంకుమార్చనలో 108 మంది దంపతులు హాజరు.



చౌడేపల్లి ఫిబ్రవరి 5 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న లక్ష కుంకుమార్చన లో భాగంగా గురువారం రెండవ రోజున 108 మంది దంపతులు హాజరైనట్లు అధికార వర్గాలు తెలిపాయి ఉదయాన్నే అమ్మవారి ఆలయంలో విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు ప్రత్యేకించి లక్ష కుంకుమార్చన జరుగు స్థలంలో వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు లక్ష కుంకుమార్చనకు హాజరైన దంపతులకు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలు మెమోటోలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు

## రేణిగుంటలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

- వైద్యాధికారులు డాక్టర్ చక్రపాణి, డాక్టర్ శ్రీలక్ష్మి



టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం రేణిగుంట పిహెచ్సీ పరిధిలోని బిస్మిల్లానగర్, తారకరామానగర్ పిహెచ్సీ పరిధిలోని జ్యోతినగర్ ప్రాంతాల్లో పింక్ బస్సుల ద్వారా ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ చక్రపాణి, డాక్టర్ శ్రీలక్ష్మి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, స్థానిక నాయకులు లక్ష్మీనారాయణాచార్యులు, బాబు, ఎంపిహెచ్ఈఓలు బాబు, నాగరాజు, సూపర్వైజర్ శివకుమార్, ఎంఎల్ హెచ్ పిలు రేఖ, స్రవంతి, ఏఎన్ఎంలు ఎన్.రేవతి, సి.రేవతీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్లగట్ట రైతు సేవ కేంద్రంలో యూరియా పంపిణీ



శాంతిపురం మండలం ఫిబ్రవరి 5 మనం న్యూస్: శాంతిపురం మండలంలోని కర్లగట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని రైతుల కోసం గురువారం మూడు వందల యూరియా బస్తాలను తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి అవసరమైన అన్ని అవసరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించడానికి రైతుల అవసరాలు తీర్చడానికి ముందు ఉంటారని అందులో భాగంగానే హంద్రీనీవా జలాలను కూడా కుప్పం వర్గానికి తరలించి అన్ని చెరువుల నింపుతున్నారని తెలిపారు. రైతు సేవ కేంద్రంలోని నందు ఉన్న యూరియాను రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు పంపిణీ చేయడం జరిగింది.రైతులు తమ పాసుపుస్తకాలు తీసుకువచ్చి డబ్బులు చెల్లించి యూరియాను తీసుకొని వెళ్లారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సక్రమంగా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరి, చంద్ర, రుద్రప్ప,మురుగేష్ మరియు సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ కేడర్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పనబాకలక్ష్మి.



శ్రీకాళ హ స్తి, పిబ్రవ రి 05,మనం న్యూస్.శ్రీకాళహస్తి లో గురువారం నిర్వహించిన టీడీపీ కేడర్ ఆత్మీయ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మి పాల్గొన్నారు. ఆమె బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా శ్రీకాళహస్తి క్షేత్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పనబాక లక్ష్మి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నివాసంకు విచ్చేయగా బొజ్జల కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం నియోజకవర్గ టిడిపి కేడర్ తో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్–ఛార్జీలు పాల్గొన్నారు.

# రెవెన్యూ మ్యుటేషన్ల అర్జీలను క్షేత్రస్థాయిలో వివరణాత్మకంగా పరిష్కరించాలి

- రీ సర్వే కార్యక్రమంలో జాయింట్ ఎల్పీఎంలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత, మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడమే లక్ష్యంగా రెవెన్యూ సిబ్బందికి శిక్షణ కార్యక్రమ






మదనపల్లి, ఫిబ్రవరి 05, మనం న్యూస్: రెవెన్యూ మ్యుటేషన్ల అర్జీలను క్షేత్రస్థాయిలో వివరణాత్మకంగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి లోని పి పి ఆర్ కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలోని అన్ని గ్రామాల వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు అన్ని మండలాల ఆ రైలు డిప్యూటీ తాసిల్దారులు తాసిల్దారుల కు భూముల మ్యుటేషన్ల పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం మరియు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మ్యుటేషన్ కు సంబంధించిన నిబంధనలు, విధానాలు, కాలపరిమితులపై అధికారులకు సమగ్ర అవగాహన, ఆన్ లైన్ మ్యుటేషన్ సిస్టమ్ (Webland) వినియోగం లో సిబ్బంది నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భూ రికార్డుల ధృవీకరణలో ఖచ్చితత్వాన్ని మెరుగుపరచే అంశాలపై రెవెన్యూ సిబ్బంది ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజలు సమర్పించే మ్యుటేషన్ల అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆర్జిదారులతో ఫోటో తీసుకుని పక్కాగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. గ్రామాల వారిగా మ్యుటేషన్ల కు సంబంధించి రిజిస్టర్ లను నిర్వహించాలని,మ్యుటేషన్ల ను తిరస్కరిస్తే ఎందుకు తిరస్కరించామో స్పష్టమైన కారణాలతో స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని, తిరస్కరణకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లో మరియు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. మ్యుటేషన్లను ఆమోదిస్తే అర్జిదారుల చట్టపరమైన వారసుల వివరాలను, అమ్మకపు పత్రాలను, కుటుంబ వివరాలను పక్కగా చూసి సరిదిద్దాలన్నారు. మ్యుటేషన్ల తిరస్కరణ మరియు ఆమోదాలకు సంబంధించి అక్రమ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ పై మాట్లాడుతూ.... పాసు పుస్తకాలలో తప్పులు ఉంటే నిర్ణీత కాల వ్యవధిలో తప్పులు సరిచేసి నూతన పట్టాదారు పాస్ పుస్తకాన్ని అర్జీదారులకు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. మార్చి మరియు ఏప్రిల్ నెలలలో జరగబోయే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తవాలని ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న రీ సర్వేకు సంబంధించి జాయింట్ ఎల్పీఎంలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ముటేషన్ల ను నాణ్యతతో పరిష్కరించిన బి కొత్తకోట మండలం కురబల కోట గ్రామ వీఆర్వో బి శ్రీనివాసులును అభినందించారు. ఆగస్టు 15 కు ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాల జాబితాలో శ్రీనివాసులును చేర్చాలని ఆదేశించారు. ముటేషన్ల కు సంబంధించిన అర్జీలను నాణ్యతతో ఏ విధంగా పరిష్కరించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి మరియు జిల్లా కలెక్టరేట్ లోని ల్యాండ్ సెక్షన్ సూపర్ ఇంటెండెంట్ శ్రావణి రెవెన్యూ సిబ్బందికి వివరించారు. ముటేషన్ల పరిష్కారంలో ఎక్కడ తప్పులు దొర్లుతాయి వాటిని ఏ విధంగా సరిదిద్దాలి వంటి అంశాలను రెవిన్యూ సిబ్బందికి ఆమె వివరించారు. మ్యుటేషన్ ప్రక్రియలో దరఖాస్తు స్వీకరణ నుండి పట్టాదారు పాస్ బుక్ జారీ వరకు ఉన్న వివిధ దశలను శిక్షణలో సవివరంగా వివరించారు. మీసేవ లేదా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ, తహశీల్దార్ ద్వారా అడంగల్ పరిశీలన మరియు ఫారం–8 నోటీసు జారీ, వీఆర్వోల ద్వారా క్షేత్రస్థాయి విచారణ, సబ్ కలెక్టర్ లేదా ఆర్డిఓ స్థాయిలో పరిశీలన అనంతరం తుది ఆమోదం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి పీలేరు డివిజన్ల ఆర్డీవో శ్రీనివాస్, సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, కలెక్టరేట్ రెవె న్యూ సిబ్బంది, జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ ధన్, మరియు

# ప్రధానమంత్రి లఘు వ్యాపారి మాన్ ధన్, పథకాలపై విస్తృతంగా అవగాహన

- కార్యక్రమాలు నిర్వహించాలి డిఆర్ఓ కే మోహన్ కుమార్



చిత్తూరు, ఫిబ్రవరి 5:ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ ధన్, మరియుప్రధానమంత్రి లఘు వ్యాపారి మాన్ ధన్, పథకాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అనిడిఆర్ఓ కే మోహన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ సమీపంలోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత చట్టం పై రెండు పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ C.H. ఆలోచన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు భారత ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టుతున్నదని వాటిపై విస్తృతంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ ధన్,ఈ పథకములకు అర్హులు:ఈ పించను పథకానికి వీధులలో బండ్లపై అమ్మేవారు రిక్షా కార్మికులు, భవననిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, మధ్యాహ్న భోజన పనివారు, బీడీ పనివారు, ఇటుకల బట్టీ పనివారు, చేనేత పనివారు, చర్మకారులు మరియు ఇండ్లలో పని చేసేవారు అయినటు వంటి అసంఘటిత కార్మికులందరూ కూడా ఈ పథకానికి అర్హులేనెలసరి ఆదాయం రూ. 15000/–ల లోపు కలిగియున్న వారందరూ అర్హులు18 నుండి 40 సంవత్సర ములలోపు వారు ఈ పథకంలో చేరుటకు అర్హులు.ఎస్.ఐ, ఇ.పి.యస్ సదుపాయం లేనివాడు ఈ పథకంనకు అర్హులు

ప్రధానమంత్రి లఘు వ్యాపారి మాన్ ధన్,

1. ఈ పించను పథకానికి స్వయం ఉపాధి దారులు దుకాణా యజమామలు, రీటైల్ వ్యాపారులు, రైస్ మిల్లు యజమానులు, ఆయిల్ మిల్లు యజమానులు, కమీషన్ ఏజెంట్లు, రియల్ ఎస్టేట్ బ్రోకర్స్, చిన్న హోటళ్ళ యజమానులు, హోటల్స్, రెస్టారెంట్ వంటి ఇతర లఘు వ్యాపాదులు ఈ పథకానికి అర్హులే.

2. ఆదాదుపు పన్ను చెల్లించని వారు, వార్షిక టర్నోవర్ కోటి యాభై లక్షల లోపు (1.50 కోట్లు) ఉన్న వారు) అర్హులు3. 18 నుండి 40 సంవత్సరములలోపు వారు ఈ పథకంలో చేరుటకు అర్హులు.4. ఇ.ఎస్.ఐ.ఇ.పి.యఫ్ నేషనల్ పెన్షన్ స్కీ ములో నమోదు కానివారు ఈ పథకము నకు అర్హులుఈ పథకం ఆమలు చేసే విధానము :పధర ములు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్.ఐ.సి) ద్వారా అమలు జరుగుతుంది. లబ్దిదారులు చెల్లించే ఎల్.ఐ.సి పూర్తి భాధ్యత వహిస్తుంది.బ్యాంకు అకౌంట్ నుండి ఎల్.ఐ.సి. వారికి నేరుగా ప్రతీ నెల ప్రీమియం చెల్లించే సదుపాయం ఉన్నది. దీని నిమిత్తం బ్యాంకు వారికి సమ్మతి పత్రమును సమర్పించవలసి ఉంటుంది.లబ్ధి దారులు ప్రతీనెల చెల్లించే ప్రీమియం వివరాలు, అకౌంట్లో జమ చేయబడిన వివరాలు ఎప్పటికప్పుడు మొబైల్ యాప్ ద్వారా తెలుసుకునే సౌకర్యం కూడా కలదు. వివరించారు. ఈ కార్యక్రమంలో ఆనందబాబు, రాజయ్య, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎం రమేష్ ను హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలి



రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 05: "MRPS జాతీయ నాయకులు రామాంజనేయులు".డిమాండ్. కర్నూలు జిల్లా దుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామ నివాసి మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ టి ఎం రమేష్ గారిని కొంతమంది దుర్మార్గులు 31/1/2026 సాయంత్రం వెనకవైపు నుంచి ట్రాక్టర్ తో గుద్దించి తలపై రాళ్లతో మోది హత్యచేయడం దుర్మార్గమైన చర్యగా ప్రజాసంఘాలు ఖండిస్తున్నాయి. రోజులు గడుస్తున్నా ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవ డంపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాలలో భాగంగా ఈ దినం 5/2/ 2026 న రాయచోటి పట్టణం తహసిల్దార్ ఆఫీస్ ప్రక్కన అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈసంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న టీఎం రమేష్ మాదిగను హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు , ముద్దాయిలలో ఒకరు ఒక బీసీ మహిళను వేధింపులకు గురిచేస్తుంటే ఆమె కు అండగా నిలబడి వారికుటుంబానికి న్యాయం జరిగేలా చేశాడు ముద్దాయిలలో ఇంకొకరైన లింగాలదొడ్డి మౌలాలి దళితుడి భూమిని కబ్జా చేయడంతో సదరు భూమివిషయం టీఎం రమేష్ పంచాయతీ చేసి ఇద్దరికీ సమన్యాయం చేశారు. ఈ విధానాలను జీర్ణించుకోలే నిమౌలాలి ప్రేరణతో మరి కొంతమందికలుసుకొని వారి కబ్జాలకు దౌర్జన్యాలకు రమేష్ అడ్డుపడుతున్నాడని వ్యక్తిగత కక్ష పెంచుకొని రమేష్ మాదిగను అతికిరాతకంగాహత్య చేశారు వారి కుటుంబానికి అన్యాయం చేశారు. ఈ దుర్మార్గం పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ముద్దాయిలకు త్వరలో శిక్ష పడే విధంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటుచేసి విచారణ చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రకాశం జిల్లా కందుకూరు మండలంలో ఒక కాపు వ్యక్తి హత్యకు గురైనప్పుడు వారికుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకున్నవి ధంగానే TM రమేష్ కుటుంబానికికూడా కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఐదు ఎకరాల వ్యవసాయ భూమితో పాటు నివాస స్థలం మంజూరు చేయాలి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఈ సందర్భంగా నాయకులుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అశోక్ బాస్ నాయకులు తాతయ్య బీఎస్పీ నాయకులు నాగేశ్వర్ బిఆర్ఎస్ నాయకులు కదరయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ విద్యావంతుల వేదిక జీవానందం చల్లారెడ్డయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు సుబ్బయ్య నాగయ్య రవి మోహన్ రమణ చంద్రయ్య ఐ సా నాయకులు సాయి ప్రజాసంఘాల నాయకులు పా మయ్య వెంకటరమణపెంచలయ్య సురేంద్ర, NVరమణ మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల నిర్మాణాలు
# ఉగాది నాటికి పూర్తి కావాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

- టిడ్కో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఏపీ టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి




తిరుపతి ఫిబ్రవరి 5 మనం న్యూస్ : టిడ్కో గృహాల నిర్మాణాలు ఉగాది నాటికి పూర్తి కావాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశం మందిరం నందు జిల్లా కలెక్టర్ ఏపీ టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి మునిసిపల్ కమిషనర్లు, టిడ్కో అధికారులు, సబ్ రిజిస్ట్రార్లతో కలిసి టిడ్కో గృహాల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు..జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టిడ్కో గృహాల నిర్మాణాల పనులు పూర్తిస్థాయిలో ఉగాది నాటికి పూర్తి కావాలని తెలిపారు. టిడ్కో కార్యక్రమాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్య మంత్రి వచ్చే అవకాశం ఉన్నందువలన పెండింగ్ లో ఉన్న అన్ని నిర్మాణాల పనులు పూర్తిచేయాలని తెలిపారు. అదేవిధంగా నిర్ణీత సమయంలోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాలని అన్నారు. చనిపోయిన, ఆసక్తి లేని సంబంధించిన ఫ్లాట్లను అర్హులైన వారికి రీ అలాట్మెంట్ అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రాధాన్యతగా టిడ్కో గృహాల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు.. వాల్యూ ప్రాజెక్టు లబ్ధిదారులకు ఇస్తున్నాం అనే విషయము వారికి తెలియజేయాలని, రుణాలు మంజూరయ్యేలా చూడాలని తెలిపారు. మెప్మా ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఉగాది నాటికి ప్రతి టిడ్కో గృహాలు నిర్మాణాలు పూర్తి స్థాయిలో అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రిజిస్ట్రేషన్ సంబంధించిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, సంబంధించిన పనులు తొందరగా పూర్తి చేయాలన్నారు.మున్సిపల్ కమిషనర్లు అందరూ టీంతో సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని పనులు పూర్తయ్యాలో చూడాలని తెలిపారు. టిడ్కో గృహాలు వద్ద అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని తెలిపారు. సబ్ రిజిస్టర్లు అందరూ సపోర్టుగా ఈ గృహ నిర్మాణాలు పూర్తయ్యే ప్రక్రియలో సమన్వయం చేపట్టాలన్నారు. రోజువారి లక్ష్యానికి అనుగుణంగా గృహ నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. ఏపీ టిడ్కో ఎండి మాట్లాడుతూ... టిడ్కో గృహాల నిర్మాణాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.. మున్సిపల్ కమిషనర్లు అందరూ నిర్మాణాల పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అమరయ్య, టిడ్కో సి ఈ మరిఎన్న,ఎస్ ఈ మహేష్, ఈ ఈ దేవిక, మున్సిపల్ కమిషనర్లు, మెప్మా టి ఈ రమణ, టిడ్కో అధికారులు, సబ్ రిజిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇస్తే.... కఠిన చర్యలు తీసుకుంటాం : ఎస్సై రాఘవేంద్ర

పిచ్చాటూరు ఫిబ్రవరి 5 మనం న్యూస్: మైనర్లకు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని తల్లిదండ్రు లు మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని పిచ్చాటూ రు ఎస్సై రాఘవేంద్ర హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, అప్పుడే ప్రాణాలు కాపాడుకోవచ్చని జాతీయ రహదారిపై వాహనాదారులకు ఆపి అవగాహన కల్పించారు. నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని చెప్పారు .ప్రజల ప్రాణాలు కాపాడటం పోలీసుల బాధ్యత అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా, తిరుపతి జిల్లా ఎస్పీ .సుబ్బరాయుడు ఆదేశాల మేరకు గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా త్రాగి వాహనం నడిపిన 6 మంది వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి. వారిని సత్యవేడు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరు పరచగా , ఒక్కొక్కరికి పదివేల చొప్పున ఆరుగురికి 60 వేలు జరిమానా విధించారన్నారు .

## సదకుప్పం మామిడి తోపులో మనోజ్ హత్య

- దాదాపు 7 గంటల దళితులు జాతీయ రహదారిపై ధర్నా
- మనోజును హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి.
- డీఎస్పీ. సీఐ లు. పోలీసులు.గ్రామస్తులకు నచ్చనిప్పిన వినలేదు.?
- ఆ నలుగురు వెంటనే అరెస్ట్ చేయాలి




బంగారుపాలెం ఫిబ్రవరి 5 మనం న్యూస్. బంగారుపాలెం మండలంలోని సదకుప్పం గ్రామపంచాయతీ చెందిన బుధవారం సాయంత్రం. నలుగురు వ్యక్తులు కలిసి మామిడి తోపులో మామిడి చెట్లకు మందు కొడుతూ మనోజు పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయమైన మనోజ్ 21. మృతి చెందాడు. మృతి చెందిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు. నా కుమారుని అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి చంపేశారని. గురువారం మధ్యాహ్నం 1. గంట నుండి సాయంత్రం 7. గంటల వరకు బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా తల కుప్పం గ్రామానికి చెందిన దళితులు వారి బంధువులు భారీ ఎత్తున పాల్గొని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ముట్టి చెందిన మనోజ్ కుటుంబానికి న్యాయం చేస్తామని పలమూరు డివిస్పి ప్రభాకర్. బంగారుపాలెం సిఐ కత్తి శ్రీనివాసులు.. చిత్తూరు.టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య. గంగవరం సీఐ. పలమనేరు ఎస్సై. పోలీసులు హామీ ఇచ్చిన. సద కుప్పం దళితులు రోడ్డుపైన ధర్నా నిర్వహించారు. పూతలపట్టు శాసనసభ్యులు స్థానిక పొలిటిషన్ కు తరలి వెళ్లి మనోజ్ కుటుంబానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వ్యవసాయానికి రెండు భూమి. నగదుగా మూడు లక్ష రూపాయలు. మనోజ్ భార్యకు ప్రభుత్వం నుండి ఏ ఇబ్బందులు లేకుండా ఆర్థిక సహాయం చేస్తామని పోలిస్టేషన్లో హామీ ఇచ్చారు. రేపు మనోజ్ దాన క్రియలు చేసుకోవాలని హామీ ఇచ్చారు.. ఎమ్మెల్యే ఆమెతో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్. బంగారుపాలెం సీఐ కత్తి శ్రీనివాసులు. రాజకీయ నాయకులు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## నేడు మహాగణపతి దేవాలయ కుంభాభిషేకం



బంగారుపాలెం ఫిబ్రవరి 5 మనం న్యూస్: పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం తగ్గువారిపల్లి పంచాయతీ పద్మావతి నగర్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ మహా కుంభాభిషేకం 06–2– 2026 నుండి 8– 2– 2026 వరకు మహా కుంభాభిషేకం జరుగునట్లు ఆలయ ధర్మకర్తలు, కార్యనిర్వాహకులు తెలిపారు.ఈ నెల 6వ తేదీ గణపతి, లక్ష్మి , నవగ్రహ హోమం, పూర్ణాహుతి, మంగళహారతి సాయంత్రం గణపతి పూజ నూతన విగ్రహ గ్రామోత్సవం,శాంతి హోమం, పూర్ణాహుతి, దీపారాధన,7వ తేదీ శనివారం గణపతి పూజ, రుద్రహోమం నూతన విగ్రహ ధన్యది వాసవం, క్షీరాభిషేకం, దీపారాధన, సాయంత్రం గణపతి పూజ నూతన విగ్రహదివాసం, యంత్ర స్థాపన, విగ్రహ స్థాపన హోమం జరుగును.8వ తారీకున ఉదయం 5 గంటలకి గణపతి పూజ,మహాదీపారాధన,మహా కుంభాభిషేకం, గోపూజ, మంగళహారతి జరుగును.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడును. కావున భక్తాదులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప కటాక్షములను పొంది తీర్థ ప్రసాదాలను స్వీకరించగలరని ధర్మకర్తలు,కార్య నిర్వాహకులు, కోరారు.

## అడప గుండ్ల పల్లెలోశ్రీసర్వశక్తి వినాయక స్వామిఆలయంలో సంకటహర గణపతి వ్రతం



పూతలపట్టు ఐరాల ఫిబ్రవరి 5 మనం న్యూస్: కాణిపాకం సమీపంలోని అడప గుండ్లపల్లి వద్దనున్న శ్రీ సర్వశక్తి వినాయక దేవాలయంలో గురువారం రాత్రి సంకటహర గణపతి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులకు ఈ సంకటహర వ్రతం విశిష్టతను అర్చకులు వివరిస్తూ ప్రతి నెల పౌర్ణమి తర్వాత వచ్చే చవితిన నిర్వహిస్తారని గణపతికి ప్రీతికరమైన తిధి కావున ఈ పర్వదినాన విద్య ఉద్యోగం వ్యాపారం వ్యవసాయం వివాహం ఆరోగ్యం తదితర విషయాలలో కలుగునటువంటి ఒడిదుడుకులను అధిగమించుటకు ఈ సంకటహర చతుర్థి వ్రతమును ఆచరిస్తారన్నారు. ఈ వ్రతం వల్ల కలిగే పుణ్య ఫలం గురించి వివరించి వారిచేత పూజలు జరిపించారు. కావున భక్తులు ఈ సంకటహర చతుర్థి రోజున గణపతి సోత్రము పారాయణం చేస్తే సుఖసంతోషాలతో ఉంటారన్నారు. ఈ పూజా కార్యక్రమంలో అడప గుండ్లపల్లి, 45 కొత్తపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వినాయక స్వామి నీ దర్శించుకున్న పూతలపట్ట ఎమ్మెల్యే మురళీమోహన్



పూతలపట్టు కానిపాకం ఫిబ్రవరి 5 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని గురువారం సాయంత్రం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్దర్శించుకున్నారుగురువారం సంకష్టహర చతుర్థి సందర్భంగా సాయంత్రం జరుగు గణపతి వ్రతం పూజ కార్యక్రమంలో శాసనసభ్యులు పాల్గొన్నారు



## కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్లో ఆధునిక లాకర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

శ్రీకాళహస్తి, పిబ్రవరి 05,మనం న్యూస్. శ్రీకాళహస్తి కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లో పీఎం సూర్య ఘర్" ఎన్ మాస్ ఇపీసీ పవర్ ప్రాజెక్ట్ కంపెనీ వారి సహకారంతో 7 కిలోవాట్ల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ను ఏర్పాటు చేశారు,ఆధునిక లాకర్లను ఏర్పాటు చేయగా గురువారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతిజిల్లా పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా టౌన్ బ్యాంక్ చైర్మన్ ఎస్.ఖాదర్ భాష మాట్లాడుతూ,శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నట్టే, కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ను కూడా అదే అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు. అలాగే బ్యాంక్ కు త్వరలోనే ఏటీఎం. ప్రారంభోత్సవం నిర్వహిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.బ్యాంక్ ఆధునీకరణ చర్యలు పట్టణ ప్రజలకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడంలో కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీరాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్,టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, బ్యాంకు సీఈవో ధనంజనేయులు, కూటమి నాయకులు , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## కోరం లేక బి.కొత్తకోట ఎంపీపీ ఎన్నిక మళ్లీ వాయిదా



బి.కొత్తకోట ఫిబ్రవరి 5 మనం న్యూస్ : బి.కొత్తకోట మాజీ ఎంపీపీ లక్షినరసమ్మను వైసీపీ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తొలగించడంతో ఇంచార్జ్ ఎంపీపీగా వైస్ ఎంపీటీసీ రాధా ప్రదీప్ రెడ్డిని తాత్కాలిక ఎంపిపిగా నియమించారు. బుధవారం ఎంపీపీ ఎన్నిక ఉన్నందున ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో వాయిదా వేసి గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎన్నిక మరొకసారి నిర్వహించగా ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో మరొక్కమారు వాయిదా పడింది. ఈ విషయం ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం జరిగిందని ఇంచార్జ్ ఎంపీపీగా ఉన్న రాధా ప్రదీప్ రెడ్డి ఇంచార్జ్ గా కొనసాగుతారని ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి మదనపల్లె డీఎల్డీఓ బి.అమరథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ షకూర్, ఏవో తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డులో నెయ్యే లేకుండా తయారీ

- సరిదిద్ద లేని అపచారం చేసిన వైసిపి తప్పు ఒప్పుకొని పాప పరిహారం చేసుకోవాలి
- జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్.



మదనపల్లి, ఫిబ్రవరి 4,మనం న్యూస్: గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి బాబాయి వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి గుండెపోటుతో చనిపోయారని ఎలాగైతే ప్రజల్ని వాళ్ల గ్లోబల్ ప్రచారంతో నమ్మించారో, తన సహోదరి షర్మిలని ఆస్తి కోసం గోడకేసి కొట్టి కొట్టలేదని నమ్మించారో అలాగే ఈరోజు తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ చేసి అసలు లడ్డులో నెయ్యి వాడకుండానే కెమికల్స్ తో లడ్డు తయారు చేసి ఏమి జరగనట్లు వైసీపీ ప్రచారాలు చేయడం సిగ్గు చేటని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ అన్నారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ చేసి ఈరోజు అంత పెద్ద నీచ అపచారాన్ని కూడా ఏదో ఉపచారం చేసినట్టుగా నీతి వాక్యాలు వల్లిస్తూ అబద్ధాలతో గ్లోబల్ ప్రచారం మొదలుపెట్టి ఏ తప్పు జరగని విధంగా కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే కోసం వైఎస్సార్సీపీ శ్రేణులు వైఎస్ఆర్సిపి అధినాయకత్వం జగన్మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకునే విధంగా ఇలాంటి అబద్ధాలు చెప్తా ఉంటే ప్రజలు అందరూ కూడా ఈ తప్పును ఈ పాపాన్ని గమనించి వైయస్ఆర్సీపీ చేస్తున్న హిందూ వ్యతిరేక కార్యక్రమాలకు హిందుత్వాన్ని తగ్గించేందుకు సాక్షాత్తు తిరుమలలో మతమార్పిడులు ప్రోత్సహిస్తూ గతంలో ఎలా చేశారు అని హిందూ సమాజం మొత్తానికి తెలుసని, ఇప్పుడు సాక్షాత్తు శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేస్తూ ఇలా అబద్ధాలతో నమ్మించాలని చూస్తుంటే హిందూ సమాజం వైఎస్ఆర్సిపి శ్రేణులు పైన తిరగబడి వైఎస్ఆర్సిపి పార్టీకి నాయకులకు తగిన బుద్ధి వచ్చే విధంగా చేయాలన్నారు. రాబోయే రోజుల్లో హిందుత్వంపై సనాతన ధర్మంపై దాడులు కుట్రలు మరిన్ని పెరుగుతాయని హిందూ సమాజం గుర్తు చేసుకోవాల్సిందిగా హిందూ సమాజ అభివృద్ధి కోసం సనాతన ధర్మం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించి మన ధర్మాన్ని మన దేవతలను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హిందుత్వాన్ని కించపరుస్తున్న వైఎస్ఆర్సిపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సందీప్ రెడ్డి ఎస్టేట్ రమణ రాజా జగదీష్ జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు

## 3వ వార్డు పర్యటనకు విచ్చేసిన మంత్రి గారికి గజమాలతో ఘన స్వాగతం పలికి మడితాటి శ్రీనివాసులు రెడ్డి ర్యాలీ.



రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 053 వ వార్డు టిడిపి ఇంచార్జ్ ఖాదర్ వలీ ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే మూడవ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ ఖాదరవల్లి ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రివర్యులకు వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికి లక్ష్మి హాల్ వీధులలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ టిడిపి నాయకులు మరియు టిడిపి సీనియర్ నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి, రంజిత్ రాయల్, మైనుద్దిన్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి పవిత్రమైన ప్రసాదం కల్తీ చేయడం హేయమైన చర్య.

- జనసేనకార్యదర్శి కలప రవి.

పీలేరు ఫిబ్రవరి 5 మనం న్యూస్.శ్రీవారి పవిత్రమైనలడ్డుకల్తీ జరిగిందన్న విషయం సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దర్యాప్తు సంస్థ స్పష్టంగా తెలిపిందని,అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి అన్నారు.పీలేరులో గురువారం ఉదయం మనం న్యూస్ తో ఆయనమాట్లాడుతూ కోట్లమంది భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా పాలులేని నెయ్యితో శ్రీవారి ప్రసాదం లడ్డు తయారు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రసాదంలో నాణ్యత లోపించడమే కాకుండా హిందూ మతం మీద జరిగిన దాడి లాంటిదని ఆయన పేర్కొన్నారు. దేవుడి ప్రసాదంలో కల్తీ చేస్తూ అవినీతికి పాల్పడ్డారని ఇది వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన అన్నారు. వైసిపి నాయకులు మతాలకు, కులాలకు గౌరవం లేకుండా అవినీతి సొమ్ము కోసం అనేక అరాచకాలకు పాల్పడ్డారని, ప్రభుత్వమే మీదే నిందారోపణలు నెట్టు తు లడ్డులో ఎటువంటి కల్తీ జరగలేదని ప్రభుత్వమే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కోర్టు కూడా క్లీన్ చీట్ ఇచ్చిందని బొంకుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీలేరుజనసేనపార్టీ మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ ఉపాధ్యక్షులు గురు మోహన్, కార్యదర్శి గజేంద్ర,,రాజేష్, గాలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరు సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పేరెంట్స్ డే సమావేశం



పుత్తూరు ఫిబ్రవరి 5 మనం న్యూస్: పుత్తూరు సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలో భాగంగా గురువారం 9వ రోజు పేరెంట్స్ డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల జరిగే కార్యక్రమంలో హాజరై వివిధ పోర్టులో పాల్గొన్నారు అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు కళాశాల ఆడిటర్ లో తల్లిదండ్రులకు విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు అనంతరం రామశర్మ విచ్చేసి ప్రవచనాలు అందించారు విద్యార్థి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో సనాతన ధర్మం అని అంశంపై ప్రవచనాలు అందించారు విద్యార్థులను తల్లిదండ్రు లు ఎలా తీర్చిదిద్దాలి విద్యార్థులు తల్లిదండ్రులు తల్లిదండ్రులను ఎలా గౌరవించాలో రామాయణం ద్వారా తెలుసుకోవచ్చని అలాగే విశ్వ మిత్రులు ఒక రాజు అతను సర్వం కోల్పోయిన తర్వాత మహర్షిగా ధ్యానం చేసి విజ్ఞానాన్ని పొంది గొప్ప వ్యక్తిగా రూపం తరం చేయడానికి కాబట్టి విద్యార్థులు గురువులు దగ్గరకు వెళ్లి జ్ఞానాన్ని సంపాదించడం ద్వారా కీర్తి ప్రతిష్టలు గౌరవం మర్యాదలు గుర్తుకొస్తాయని ప్రవచనాలు తెలియజేశారు తల్లిదండ్రులు తన పిల్లలకు కౌన్సిలింగ్ ఏమనగా ప్రతిరోజు మీతో సందేశం చేస్తూ సతనాన్న ధర్మాన్ని తెలియజేయడం ద్వారా వారు గొప్ప వలెను తెలియజేయడం చైర్మన్ అశోక్ రాజ్ గ్రామీణ ప్రాంతంలో సిద్దార్థ కళాశాలను స్థాపించి తన కళాశాలను విస్తింపజేసేవారు కాబట్టి భవిష్యత్తులో కూడా ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆయన తెలిపారు సాయంత్రం ఐదు గంటలకు ఓపెన్ హాలిడేటంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుర్గ ప్రసాద్bl డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ జేఎన్టీయూ కమ్యూనికేషన్ సిల్స్ అలా మార్చుకోవాలని సాంకేతిక రంగానికి అనుగుణంగా కోర్సులు నేర్చుకుంటా మంచి ఉద్యోగం అవకాశం పొందాలని దానికి తల్లిదండ్రులు సంకేతం ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి చార్మినార్ అశోక్ రాజ్ జేఎన్టీయూ ప్రొఫెషనల్ దుర్గాప్రసాద్ వెంకట్రాయ శర్మ ప్రిన్సిపాల్ మధు జనార్ధన్ అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో సంకటహార చతుర్దశి పూజలు.



పీలేరు ఫిబ్రవరి 5 మనం న్యూస్ పీలేరు అయ్యప్పనాయిని చెరువుఆవరణంలో ఉన్న శ్రీ అభిష్ట వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో గురువారం సంకటహార శతర్దశి పురస్కరించుకొని ఆలయంలో గణపతిపూజ సుబ్రహ్మణ్యం పూజఅయ్యప్ప పూజ, అష్టోత్తర శతనామావళి వినాయక స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా కళావతమ్మ మల్లారెడ్డిదంపతులు వ్యవహరించారు. సుమారు వందమంది దంపతుల చేతవినాయక చతుర్దశి వ్రతాన్ని ఆచరింపజేశారు ఆలయ పూజారి.

## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబ వుతున్న సురుటపల్లి పల్లికొండేశ్వర ఆలయం.

.ఈ నెల 7 నుంచి 17 వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు.సత్యవేడు, పిబ్రవరి 05,మనం న్యూస్. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకుశ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయం ముస్తాభౌతోంది.ఈ నెల 7 నుంచి 17 వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ నెల 14న శని మహాప్రదోషం, 15న మహా శివరాత్రి 16న కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.విద్యుద్దీపాలంకరణలు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయడంతో పాటు స్వామి, అమ్మవార్ల నిత్యవాహన సేవలకు వివిధ రకాల వాహనాలను సిద్ధం చేస్తున్నారు. దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన రథం పై ఈ ఏడాది నుండి శివ పార్వతులకు రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ నెల 7తేదీన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. 8వ తేదీన ధ్వజారోహణం, పల్లకి వాహన సేవ.9వ తేదీన చంద్ర ప్రభ వాహన సేవ నిర్వహిస్తారు.10వ తేదీన కామధేను వాహన సేవ.11వ తేదీన భూత వాహన సేవ.12వ తేదీన అధికార నంది వాహన సేవ నిర్వహించనున్నారు. 13వ తేదీన గజ వాహన సేవ,14వ తేదీన రథోత్సవం, శని మహాప్రదోషం, అశ్వవాహన సేవ,15వ తేదీన మహా శివరాత్రి వృషభ వాహన సేవ నిర్వహిస్తారు.16వ తేదీన కల్యాణోత్సవం, కల్పవృక్ష వాహన సేవ,17న త్రిశూల స్నానం, ధ్వజావరోహణం, రావణబ్రహ్మ వాహన సేవ నిర్వహిస్తారు.ఉదయం శ్రీ నటరాజ స్వామి వారికి అభిషేకం, మధ్యాహ్నం త్రిశూల స్నానం, సాయంత్రం స్వామి, అమ్మవార్ల రావణబ్రహ్మ వాహన సేవ, గ్రామోత్సవం, ధ్వజావరోహణం తో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి కానున్నాయి.బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.



## నీరు పారిశుధ్యము, పరిశుభ్రత పై అవగాహన పొందుదాం: టి.ధనంజయ రెడ్డి

పుత్తూరు ఫిబ్రవరి 5 మనం న్యూస్: పరిశుభ్రమైన త్రాగునీరు, పారిశుధ్యము, పరిశుభ్రత అంశాలపై ప్రతి ఒక్క డ్వాక్రా సంఘ సభ్యురాలు అవగాహణ పొందాలని సెర్ప్ సహయ ప్రాజెక్టు అధికారి టి. ధనంజయ రెడ్డి పిలుపు నిచ్చారు. మూడవరోజు గురువారం మండల సమాఖ్య కార్యాలయం లో మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ మాడ్యూల్ 3 శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళల పరిశుభ్రమైన నీరు లేకపోతే వచ్చే జబ్బులు నివారణ, పారిశుద్ధ్యలోపంపై జరిగే నష్టాన్ని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లేకుంటే జరిగే పరిణామాలని తెలుసుకోవాలని కోరారు. అన్ని రంగాలలో మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెడరేషన్ సాధనకు దృష్టిని ఉంచి భౌతికమైన మార్పు నుంచి సుస్థిరమైన సంస్థలను అభివృద్ధిపరిచే ఒక ఆదర్శవనరు సంస్థగా అభివృద్ధి చెందాలని తెలిపారు. వాష్ కార్యక్రమాల నందు ముందు చూపుతో నాణ్యత ప్రమాణాలు, శక్తి సామర్థ్యాలు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక వనరులను అందుకొనుటకు కావలసిన మార్గాలను తెలుసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్యంలో మరుగుదొడ్లు 100 శాతం వినియోగించుకోవడం, ఏవైనా రిపేర్లు కోసం సంఘాల ద్వారా రుణాల అవసరంఐతే అందజేసే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. సంఘాల సమావేశంలో ప్రభుత్వ పథకాలను తెలిపి,నీరు వారిశుధ్యం, పరిశుభ్రత రుణాలను పొందే విధంగాను వి ఓ ఏ లు కృషి చేయాలని సూచించారు. గమ్యం చేరుకోవడానికి అన్ని అభివృద్ధి సూచికలను అందుకునేందుకు సభ్యులు, గ్రామ సంఘాలు, మండలసమైక్య పాత్రల పై తగిన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ అంశాలపై అందరూ అవగాహణపొంది అన్ని అంశాలలో అభివృద్ధి సాధించే విధంగా చూడాలన్నారు.

## గాలివీడు టౌన్లో సౌరశక్తితో పనిచేసే డ్యూయల్ కెమెరాల ఏర్పాటు



గాలివీడు మనం న్యూస్ ఫిబ్రవరి05: గాలివీడు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గాలివీడు టౌన్ లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్యలు చేపట్టారు గాలివీడు టౌన్ చెక్కవాండ్ల పల్లికి చెందిన డాక్టర్ ఆర్య శంకర్ సహకారంతో ఈరోజు గాలివీడు టౌన్ రాయచోటి రోడ్డులోని ఎంఆర్ఓ కార్యాలయానికి వెళ్లే క్రాస్ రోడ్ వద్ద రెండు సౌరశక్తితో పనిచేసే డ్యూయల్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఈ కెమెరాల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ నేర కార్యకలాపాలపై నిఘా పెంచే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కూడా సౌరశక్తితో పనిచేసే విధంగా ఉండటంతో నిరంతర పర్యవేక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ ఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములవ్వాలని ఆయన కోరారు డాక్టర్ ఆర్య శంకర్ అందించిన సహకారాన్ని పోలీసులు ప్రత్యేకంగా అభినందించారుస్థానికులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగితే గాలివీడు టౌన్ మరింత సురక్షితంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గుడియవాండ్లపల్లి హరిజనవాడలో జరుగుతున్న "అక్షర ఆంధ్ర - ఉల్లాస్" కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



సంబేపల్లి, మనం న్యూస్ ఫిబ్రవరి 5: రువారం సాయంత్రం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం గుడియవాండ్లపల్లి లోని హరిజనవాడలో జరుగుతున్న అక్షర ఆంధ్ర – ఉల్లాస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్షర ఆంధ్ర – ఉల్లాస్" కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ హెచ్ జి సంఘం సభ్యులతో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘం ఎప్పుడు ఏర్పాటు అయ్యింది ఎంత కాలం నుండి అక్షర ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు కార్యక్రమాన్ని ఏ ఏ రోజులలో నిర్వహిస్తున్నారు కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు ఎస్ హెచ్ జి గ్రూపులోని వారందరికీ చూపిస్తున్నారా లేదా కార్యక్రమంలో ఎన్ని గంటల పాటు చదువుకుంటున్నారు వంటి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు గ్రామంలో ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా అయ్యేందుకు ఈ కార్యక్రమంలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో డిఆర్డిఏ మెప్మా వంటి శాఖల సమన్వయంతో 15 సంవత్సరాల పైబడిన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని పేర్కొన్నారు ముఖ్యంగా ఎస్ హెచ్ జి లబ్ధిదారులు ఆయాలు వంట వండేవారు వివిధ రకాల సహాయకులు వివిధ కార్యాలయాల కాపల దారులు తదితరులను అక్షరాస్యులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.

## కాణిపాకం నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతున్న స్వర్ణ రథం




పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 5 మనం న్యూస్:స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం నాలుగు మాడ వీధుల్లో గురువారం రాత్రి స్వర్ణ రథం ఊరేగింపు జరిగింది స్వర్ణ రథాన్ని ఆలయ ఈవో పెంచల కిషోర్ ఏ ఈ ఓ రవీంద్రబాబు బంగారురథాన్ని లాగి ప్రార ంభించారుగురువార ం సంకటహర చతుర్థి సందర్భంగా సాయంత్రం స్వామివారిని ఆలయ మాడవీధుల్లో వైభవంగా స్వర్ణ బంగారు రథం పై ఊరేగింపు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపర్డెంట్లు వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, స్థానిక ఉభయ

## చైతన్య ఛంద సేవా సంస్థలో యువశక్తి స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత గణేష్ జన్మదిన వేడుకలు



మదనపల్లె, ఫిబ్రవరి 5,మనం న్యూస్: మదనపల్లి దేవత నగర్ నాలుగో నెంబర్ రోడ్డు నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు నిత్యం సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి యువశక్తి స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత గణేష్ జన్మదిన వేడుకలు చిన్నారుల మధ్య అట్టహాసంగా జరుపుకున్నారు

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అభివృద్ధి కోరుకునే ఆయన జన్మదిన వేడుకలు పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషకరమని, అంతేకాకుండా చైతన్య సచ్చిందో సేవా సంస్థ చేస్తున్న సేవలను సంఘంలో పదిమందికి తెలియజేసి పది రకాలుగా సహాయం చేస్తున్నటువంటి ఫౌండర్ గణేష్ ని సంస్థ జ్ఞాపిక అందజేసి సత్కరించిన జనరల్ సెక్రటరీ ఏ కవితా రాణి ఈ సందర్భంగా యువశక్తి టీం ఫౌండర్ గణేష్ మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ లోని పిల్లలంటే తనకు ఎంతో ఇష్టమని వారికోసం అహర్నిశలు సహాయం చేయడానికి వెనకాడనని ఎంతోమంది దాతలు పరిచయం చేయడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని మదనపల్లెలోని ఎంతోమంది జన్మదిన వేడుకలు మన సంస్థలో జరుపుకొని ఈ పిల్లలకు సహాయపడగలరని మనవి చేస్తూ ఈ ఈ పిల్లల మధ్య తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు

## తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 05,మనం న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను డాలర్ దివాకర్ రెడ్డి, చైర్మన్, తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అ ంద జేయ డ మైన ది. స ద రు కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం పాల్గొన్నారు .

## శ్రీవారి ప్రసాదంపై రాజకీయ కుట్రలు ఆపాలి

▪ తిరుపతి ఎంపీ గురుమూర్తి



తిరుపతి ఫిబ్రవరి 5 మనం న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతీసేలా తెలుగుదేశం పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. తిరుమలను రాజకీయ రణక్షేత్రంగా మార్చడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.డిల్లీలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వివాదంలో ఉన్న భోలే బాబా డైరీ, ప్రీమియర్ డైరీ వంటి సంస్థలు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాం నుంచే నెయ్యి సరఫరా చేస్తున్నాయని గుర్తు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, కొందరు సరఫరాదారుల సిండికేట్ ను అరికట్టి, పారదర్శకమైన టెండర్ విధానం ద్వారా అందరికీ సమాన అవకాశం కల్పించామని వివరించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. నెయ్యి నాణ్యతపై అనుమానం వచ్చిన వెంటనే అప్పటి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి బాధ్యతాయుతంగా స్పందించి, ఆ నమూనాలను మైసూర్ లోని సిఎఫ్ టిఆర్ ఐ కి పంపారని, నాణ్యత లేని సంస్థలను బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరిగిందని తెలిపారు. కానీ నేడు టిడిపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ఆ నివేదికలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు.నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని సీబీఐ చార్జ్ షీట్ లోనే స్పష్టంగా ఉందని, అయినా వైఎస్సార్సీపీపై బురద చల్లడమే లక్ష్యంగా టిడిపి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఎంపీ విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి "డైవర్షన్ పాలిటిక్స్ "కు తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు. వై.వి. సుబ్బారెడ్డి దేవునిపై భక్తిశ్రద్ధలతో దేశవ్యాప్తంగా సుమారు 2 వేలకు పైగా ఆలయాలను నిర్మించి హిందూ ధర్మ ప్రచారానికి కృషి చేశారని, అలాంటి వారిపై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న వారికి ఆ స్వామివారే తగిన బుద్ధి చెబుతారని ఎంపీ గురుమూర్తి హెచ్చరించారు.

## కుష్ఠు వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి.: డాక్టర్ సుమంత్

▪ చింతగుంట,నెరబైలు లో విస్తృత అవగాహనా సదస్సులు





చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 5 మనం న్యూస్: కుష్ఠు వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని నెరబైలు ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుమంత్ పేర్కొన్నారు. గురువారం డాక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో చింతగుంట, నెరబైలు గ్రామాల ప్రజలకు కుష్ఠు వ్యాధి పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ 1873లో హన్ సన్ అనే నార్వే శాస్త్రవేత్త తెలిపిన ప్రకారం మైక్రో బాక్టీరియల్ లేప్రే అనే సూక్ష్మ జీవి వల్ల వచ్చే కుష్ఠు వ్యాధి,ఒక అంటు వ్యాది అన్నారు.శరీర భాగాలైన చేతులు,కాళ్ళు,పాదాలు పై పాలిపోయిన లేదా రాగి రంగు మచ్చలు కలిగి,పూర్తి స్థాయిలో నొప్పి లేకున్నను, స్పర్శ జ్ఞానం లేనప్పుడు వాటిని కుష్ఠు వ్యాధి లక్షణాలుగా గుర్తుంచాలన్నారు.చర్మం దళసరిగా ఉండి,ముఖం పై నూనె రాసినట్లు నిగనిగలాడుతూ కన్పించినపుడు ఈ వ్యాధి ఉన్నట్లుగా అనుమానించాలన్నారు. వ్యాధి నిర్ధారణ కోసం వైద్యులను సంప్రదించి పరీక్షలు నిర్వహించాలన్నారు.బహుళ ఔషధ చికిత్స కుష్ఠు వ్యాధికి ఒక నమ్మకమైన చికిత్స అన్నారు.

## సమాజ సేవలో విద్యార్థులను భాగస్వామ్యం చేయండి.

▪ డిఎస్పీ నరసింహమూర్తి.



శ్రీకాళహస్తి, పిబ్రవరి 05,మనం న్యూస్. సమాజ సేవలో విద్యార్థులను భాగస్వాములను చేయాలనిడిఎస్పీ నరసింహమూర్తి సూచించారు. గత మూడు రోజులుగా స్థానిక ఆర్పీబిఎస్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అడ్వాన్స్ స్కాట్ మాస్టర్ శిక్షణశిబిరం నిర్వహిస్తున్నారు. కార్యక్రమం కు విచ్చేసిన శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహమూర్తి శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం కోసం స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కృషి చేయాలన్నారు. అలాగే శిక్షణ పొందిన స్కౌట్స్ మాస్టర్లు పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ, సేవభావం వంటి ఉన్నత విలువలు పెంపొందించేలా కృషి చేయాలన్నారు. శివరాత్రి ఉత్సవాలకు కూడా స్కౌట్స్ అండ్ గైడ్స్ భక్తులకు తమ సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, లీడర్ అఫ్ ద కోర్స్ వెంకటేశ్వర్లు పాఠశాల హెచ్ ఎం వెంకటయ్య జిల్లా ఇంచార్జి కార్యదర్శి విజయకుమార్, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, రాష్ట్ర పరిశీలకులు డి.ఎల్ నారాయణ, స్కౌట్స్ మాస్టర్లు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ప్రముఖులకు అందజేసిన ఆలయ ఏఈవో మోహన్.



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి05,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా విరాజుల్లుతున్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవ కార్యక్రమము ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సందర్భంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను తిరుపతి తాతయ్యగుంట శ్రీగంగమ్మ దేవస్థానం ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్,సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ,తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ యస్ వెంకటేశ్వర్ ఐఏఎస్, లకు ఆలయ అధికారులు ప్రోటోకాల్ ఏఈఓ మోహన్ ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రోక్తకంగా అంజంజి గణపతికి సంకటహర చతుర్థి హోమం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 05,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం నందు సంకటహర చతుర్థి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న శ్రీ అంజంజి గణపతి ఆలయం వద్ద సంకటహర చతుర్థి హోమాన్ని దేవస్థానం ముఖ్య అర్చక ఎస్ఎంకె శ్రీనివాస్ గురుకుల్, దేవస్థానం పౌరోహితుడు అర్ధగిరి ఆధ్వర్యంలో సంకటహర చతుర్థి హోమాన్ని శాస్త్రోక్తకంగా నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## శ్రీ మేధా గురుదక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేకం



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 05,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ వాయులింగేశ్వరుని ఆలయ ప్రాంగణంలో గల శ్రీగురు దక్షిణామూర్తి స్వామి వారికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యంలను ఆలయ ప్రధాన ఆర్చకులు కరుణా గురుకుల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.స్వామి వారికి పసుపు, కుంకుమ, గంధం, విభూతి, నారికేల జలములతో అభిషేకించారు. తదుపరి స్వామి వారికి వివిధ రకాల పుష్పలతో అలంకించారు. సదరు కార్యక్రమంలో భక్తులు,పుర ప్రజలు పాల్గొన్నారు.

## కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ ఆకస్మికంగా ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సందర్శించారు...

▪ కుప్పం పిడి వికాస్ మరమ్మత్ పాఠశాల రికార్డులు విస్తృతంగా తనిఖీ చేశారు...



గుడుపల్లి ఫిబ్రవరి 5 మనం న్యూస్ : గుడిపల్లి కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు కస్తూర్బాయ్ గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లను ఉడా చైర్మన్ డాక్టర్ బి. ఆర్ సురేష్ బాబు ,కడ పిడి వికాస్ మరమ్మత్ ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థినులకు అందుతున్న పౌష్టికాహారం, సిబ్బంది మరియు ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సమస్యలు వంటి అంశాలపై నేరుగా బాలికలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నాము. అలాగే పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు మరియు హెల్త్ చెక్ అప్ నిర్వహణపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు.మన సమాజ భవిష్యత్తు అయిన బాలికల విద్య, ఆరోగ్యం మరియు భద్రత అత్యంత ముఖ్యమైనవి. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, ప్రతి బాలిక తన కలలను నెరవేర్చుకునేలా సమాజం బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ రామచంద్రుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ గుడిపల్లి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం , కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు వెంకటేష్ , రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హేమంబర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎస్ఆర్ చంద్రశేఖర్ యూనిట్ ఇంచార్జి ప్రకాష్, సర్పంచ్ గోపాల్, అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మహిళా న్యాయవాది హత్యకు నిరసనగా విధులను బహిష్కరణ.

సత్యవేడు, పిబ్రవరి 05,మనం న్యూస్.తెలంగాణరంగారెడ్డి జిల్లాకు చెందిన మహిళ న్యాయవాది స్వప్న దారుణ హత్యను నిరసిస్తూ గురువారం సత్యవేడు సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల బార్ అసోసియేషన్ విధులను బహిష్కరించారు. కోర్టు ఆవరణం ఎదుట ఉన్న రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు యువ మహిళా న్యాయవాది స్వప్నను అతి కిరాతకంగా చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా న్యాయవాది స్వప్న మృతి పట్ల ప్రగాఢాన్ని సంతాపాన్ని తెలియజేశారు.న్యాయవాదికి సంరక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తపరిచారు. బార్ సభ్యులతో కలిసి న్యాయమూర్తి వెంకట నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బార్ సెక్రెటరీ వి.ముని చంద్ర, కోశాధికారి బి.జానయ్య,సభ్యులు మునిశేఖర్ రాజు,శ్రావణ్కుమార్,మహేష్,శివానందం యాదవ్,జూనియర్ డివి,రాజా,వినోద్ కుమార్,దినకరన్,అఖిల,కావ్య,పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వెలిగల్లు ద్వారా మండలంలోని అన్ని చెరువులకు నీరు అందించిన ఇరిగేషన్ అధికారులను సన్మానించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ..



రామాపురం మనం న్యూస్ ఫిబ్రవరి 05: రెవిన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి రెవిన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం రామాపురం మండలం పర్యటన సందర్భంగా సుద్దమల్ల గ్రామం,రేకలకుంట నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రామాపురం మండలంలో రెవెన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసిల్దార్ వీఆర్వోలకు సూచించారు.ప్రభుత్వం రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ప్రజలు రెవెన్యూ సమస్యలపై కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు రామాపురం మండలంలో రెవిన్యూ సమస్యలు ఉన్నట్లు నా దృష్టికి రాకుండా మండల స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు సూచించారు ఈ కార్యక్రమంలో మండలంలోని వెలిగల్లు నీటిని అన్ని చెరువులకు నింపినందుకు ఇరిగేషన్ అధికారులను మంత్రి సన్మానించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మరియు టిడిపి నాయకులు రమేష్ రెడ్డి, వినోద్ రెడ్డి, అంజన్ రెడ్డి,చెన్న కృష్ణ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, నాగబాసిరెడ్డి,రమణ, మహబూబ్బాషా,హరినాథ్ రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ద్రవిడలో ద్రవిడ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం.



గుడిపల్లి ఫిబ్రవరి 5 మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయంలో DU స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ద్రవిడ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ను ప్రారంభించడానికి విచ్చేసినటువంటి ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య దొరస్వామి మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రొఫెసర్ మరియు పూర్వ విద్యార్థులు కలిసి ఈ కల్చర్ క్లబ్ తరఫున బ్యాడ్మింటన్ టోర్నమెంట్ జరపడం అనేది ఒక శుభ సూచకమని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రిజిస్టర్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా ఇలాంటి ఆటలలో పాల్గొని శారీరకంగా మానసికంగా దృఢత్వాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. లైన్స్ క్లబ్ కుప్పం అడ్వైసర్ మహేష్ మాట్లాడుతూ ఈ దేశంలో సుమారు 145 కోట్ల జనాభా ఉన్నప్పటికీ మొన్న జరిగినటువంటి ఒలంపిక్స్ లో కేవలం 6 మెడల్స్ మాత్రమే వచ్చాయని దానికి కారణం పిల్లల్లో క్రీడా స్ఫూర్తి తక్కువవడమే అని పిల్లలను ఉద్దేశించి తెలియజేశారు. అయితే ప్రోత్సాహం అందించడానికి ఇలాంటి అధికారులు అదేవిధంగా సేవా సంఘాలు ముందుకు వస్తాయని తెలియజేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఆచార్య పలని అదేవిధంగా డివి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ సభ్యులు డా. వరదరాజులు, సంపంగి డా. రవి, డా. పౌలు రాజు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో మరో నిందితుడు అరెస్టు.



సత్యవేడు, పిబ్రవరి 05,మనం న్యూస్. సత్యవేడు పోలీసు స్టేషన్లో నమోదు అయిన గంజాయి కేసుకు సంబంధించి పరారీ లో ఉన్న మరో నిందితుడు దినకరన్(27)ను గురువారం పోలీసులు అరెస్టు చేశారు.నిందితుడ్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు.సత్యవేడు పట్టణం ఉలవ చేను కాలనీ సమీపంలో గంగ బ్రిడ్జి వద్ద 2025 డిసెంబరు మూడవ తేదీ రెండు కేజీల గంజాయితో యువకుడు మహేష్ పట్టుపడ్డారు.దీంతో పాటు నిందితుడి నుంచి మోటార్ సైకిల్ స్కూటీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితుడు మహేష్ ఉలవ చేను కాలనీవాసిగా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి ఇంకా కొందరు ఉన్నట్టు తేల్చారు.ఈ నేపథ్యంలో పరారిలో ఉన్న మరో నిందితుడు దినకరన్ ను గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ సాయినాథ్ చౌదరి చెప్పారు.ఈ కేసులో ఇంకా పరారీ లో ఉన్న వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామన్నారు.